
18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్


ఆదివారం 22 సెప్టెంబర్ 2024 పేజీలు 11


## అరెకపూడి గాంధీ అధ్యక్షతన

# పీఏసీ సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాలులో పీఏసీ సమావేశం జరిగింది. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , కమిటీ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాష్ రెడ్డి, చిక్కుడు వంశీకృాఎష్ణ, యన్నం శ్రీనివాస రెడ్డి, రామారావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, కూనంనేని సాంబశివరావు, టి జీవన్ రెడ్డి, టి భాను ప్రసాద్ రావు, యల్ రమణ, సత్యవతి రాథోడ్, అకౌంటెంట్ జనరల్ పి. మాధవి, శాసన మండలి కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు పీఏసీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

## మూసి బాధిత కుటుంబాలకు

# న్యాయం చేస్తాం

### బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మూసి ఆధునీ కరణలో భాగంగా చేపడుతున్న పనుల వల్ల నష్టం జరిగిన కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని, ఈ విషయంలో ఎవ్వరూ కూడా ఎలా ంటి ఆందోళన చెందవద్దని హైద రాబాద్ జిల్లా ఇంఛార్జి





మంత్రి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఇమేజ్ ను ప్రపంచ స్థాయికి తీసుకొని పోవడానికి మూసి నది తీరాన్ని టూరిజం హబ్ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృాఎషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం చంచల్ గూడ వద్ద 284 డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో లబ్దిదారులకు ఇంకా పంపిణీ చేయాల్సిన ఖాళీగా ఉన్న 2 బి హెచ్ కె గృహా

మిగతా 2లో

## ఇంటి ఇంటికి వెళ్ళండి..

# సభ్యత్వంలో రికార్డు మోత మోగించండి

### మల్కాజిగిరి బీజేపీ శ్రేణులకు ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు



మౌలాలి,మేజర్ న్యూస్: ఇంటి ఇంటికి వెళ్ళండి.. .రికార్డు స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదు చేసి చూపించండి అని మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్నది మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అన్నారు. ఈ ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో

మిగతా 2లో




# మూసి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం



**మొదటి పేజి తరువాయి :** సముదాయాన్ని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ లతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మూసీ నది అభివృద్ధిలో భాగంగా నిర్దేశించిన ప్రకారం గృహాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఖాళీగా గృహాలను మూసి బాధితులకు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి వివరించారు. చంచల్ గూడ ఎక్స్ రోడ్ లో 284 గృహాలు నిర్మించారని, అందులో 142 మందికి పంపిణీ చేసినట్లు మిగతా 142 ఖాళీగా ఉన్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఖాళీగా ఉన్న గృహాలను పరిశీలించారు. తదనంతర వనస్థలిపురంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. సుమారు 90 గృహాలు ఖాళీగా ఉన్నాయని, మూసి నది బాధితులకు న్యాయం చేస్తామని, ఎవ్వరూ కూడా ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. హైదరాబాద్ నగరం సాంస్కృతికంగా పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. బాధిత కుటుంబ మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఇందిరా మహిళా శక్తి కింద లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి వివరించారు. మరి కొందరు నిరుపేదలు డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వాలని అడుగుతున్నారని, వారికి కూడా న్యాయం చేస్తామన్నారు. హైదరాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా 3,500 మందికి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణహించిదన్నారు. అర్హులైన వారందరికీ పంపిణీ చేస్తామన్నారు. అంతేకాకుండా జంట జలాశయాలకు గోదావరి నీరు సరఫరా కోసం 2005 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తద్వారా అట్టి నీరు మూసి నదిలో మురుగు నీరు లేకుండా స్వచ్ఛమైన నది ప్రవాహం రావడంతో టూరిజం అభివృద్ధి చేసి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మంత్రి వెంట రాష్ట్ర మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దాన కిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామి రెడ్డి ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్ లు వెంకట చారి, ప్రతిమా సింగ్, మూసి రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, హౌసింగ్ సి.ఈ అనిల్ రాజ్, ఎస్ ఈ , కార్పొరేటర్ షహీద్, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు, హయత్ నగర్ డిసి తిప్పర్తి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరెకపూడి గాంధీ అధ్యక్షతన పీఏసీ సమావేశం

**మొదటి పేజి తరువాయి :** పీఏసి చైర్మన్ మాట్లాడుతూ, శాసన పరిషత్ చైర్మన్ కి, శాసన సభ స్పీకర్ కి, శాసన వ్యవహారాల శాఖా మంత్రి కి, కమిటీ సభ్యులకు, ఇతర ఉన్నతాధికారులకు స్వాగతం పలికారు. శత వసంతాలు పూర్తి చేసుకున్న ఈ ప్రభుత్వ ఖాతాల సంఘానికి తనను చైర్మన్ గా నియమించడం గర్వంగా భావిస్తున్నాను. గతంలో ఎంతో మంది ప్రముఖులు, మేధావులు ఈ కమిటీకి చైర్మన్ గా సేవలు అందించారని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత గల ప్రభుత్వ లెక్కల కమిటీ (2024-25) కు చైర్మన్ గా నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా పనిచేసి కమిటీ తన కర్తవ్యాలను నెరవేర్చుటలో లక్ష్యాలను సాధించుటలో మనమందరం సమిష్టిగా కృషి చేయవలసి ఉన్నదని తెలిపారు. వివిధ పద్దుల కింద ప్రభుత్వ వ్యయం కొరకు మంజూరు చేసిన నిధులను సక్రమంగా వెచ్చించారా లేదా అధిక వ్యయం చేసారా, అధిక వ్యయం చేసినచో అందుకు దారితీసిన పరిస్థితులు మొదలగు విషయాలను కమిటీ పరిశీలించ వలసి ఉన్నదని తెలిపారు. ప్రజలు వివిధ రూపాలలో ప్రభుత్వానికి జమ చేసిన మొత్తంను రాష్ట్ర, అభివృద్ధికి, సంక్షేమానికి సక్రమంగా వెచ్చించారా లేదా అని అనునిత్యం ప్రభుత్వ ఖాతాలపై ఆడిట్ చేస్తూ, ప్రభుత్వ దుభారా కట్టడికి తీసుకోవలసిన పొదుపు చర్యలను తెలిపి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందిచవలసి ఉన్నదని పేర్కొన్నారు. నేటి ఆధునిక ప్రభుత్వాలకు సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్లలాంటివి. పేద ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలుచేస్తున్నది. వివిధ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయుటలో కమిటీ తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా తెలపాలి అని పేర్కొన్నారు. సి అండ్ అకౌంట్ జనరల్ వారు వివిధ నివేదికలలో శాఖల వారీగా లేదా



సంవత్సరాల వారీగా పేర్కొన్న ఆడిట్ పేరాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై కమిటీ సమావేశంలో చర్చించి కమిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారంగా తదుపరి కార్యాచరణ రూపొందిచుకోవడం జరుగుతుందని తెలియజేశారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, పీఏసీ కమిటీ చైర్మన్ ఎన్నికైన అరికేపూడి గాంధీ కి, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్లు, అనుభవజ్ఞులు కమిటీలో ఉన్నారని పేర్కొంటూ, అన్ని కమిటీల మాదిరిగా కాకుండా పీఏసీ బాధ్యతలు భిన్నంగా ఉంటాయని, శాసనసభ ఆమోదం పొందిన కేటాయింపులలో ప్రతి శాఖ ఎంత ఖర్చు పెడుతుందనే విషయాన్ని కమిటీ పరిశీలిస్తుందని పేర్కొన్నారు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మొదటగా కమిటీ చైర్మన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీఏసీ మినీ అసెంబ్లీ లాంటిదని, ఉభయ సభలు సంవత్సరమంతా సమావేశాలు నిర్వహించలేవని కాగా శాసనసభ కమిటీలు నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయని తెలిపారు.

# అంజన్ కుమార్ యాదవ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి క్యాబినెట్‌లోకి తీసుకోవాలి



**రాష్ట్ర యాదవ సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: యాదవ సామాజిక వర్గం నుంచి రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా అవకాశం దక్క లేదని ఇది తమను అన్యాయం చేయడమే నని యాదవ సామాజిక వర్గం నేతలు అవేదన వ్యక్తం చేశారు. ఇది భాదాకరమని వచ్చే మంత్రివర్గ విస్తరణలో యాదవులకు తప్పకుండా అవకాశం కల్పించాలని రాష్ట్ర యాదవ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు చక్రధర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాల్లో యాదవులకు మంత్రులుగా అవకాశం ఉండేదని కానీ రేవంతడ్డి ప్రభుత్వంలో మాత్రం ఒక్కరికీ అవకాశం కల్పించేలదన్నారు. ఏళ్లుగా హైదరాబాద్ నుంచి ఒక్కరికైనా మంత్రివర్గంలో అవకాశం ఇవ్వడం సాంప్రదాయంగా వస్తుందని కావున నగరానికి చెందిన మాజీ ఎంపి అంజనుమార్యాదమ్క ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, అసెంబ్లీ, మండలి, రాజ్యసభ, కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పిచాలన్నారు. అంతేకాకుండా కోకాపేట్లో ఉన్న ఆత్మీయ భవన నినిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ప్రభుత్వం సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు బి.శంకర్యాదవ్, మహేష్యాయాదవ్, శ్రీనివాసయాదవ్, జ శంకర్యాదవ్, మధుసూదన్యో దవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి వెళ్ళండి.. సభ్యత్వంలో రికార్డు మోత మోగించండి

**మొదటి పేజి తరువాయి :** బీజేపీకి వచ్చిన మెజారిటీ కూడా రికార్డు మోత మోగించింది.. అదే రీతిలో అత్యధికంగా బీజేపీ సభ్యత్వాల నమోదు చేసిన రికార్డ్ ఈ దఫా మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డకు దక్కాలని ఆయన కమలదళానికి సూచించారు. శనివారం వినాయక్ నగర్ 137 డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి నేతృత్వంలో డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం లోనే అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. 1980 లో జన సంఘ్ గా ఏర్పడ్డ భారతీయ జనతా పార్టీ ఎమర్జెన్సీ కాలంలో ఆనాటి చీకటి రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవాలనే ఉద్దేశ్యంతో అందరిని ఏకం చేసి జనతా పార్టీ రూపంలో ప్రజాస్వామ్య పరి రక్షణకు కృషి చేసిందన్నారు. ఆ తర్వాత భారతీయ జనతా పార్టీగా ఎదగడంతో ఈ దేశానికి బీజేపీ పార్టీ తరువున మొట్ట మొదటి సారిగా వాజ్ పేయ్ ప్రధాన మంత్రి అయ్యారని తెలిపారు. 2014,2019,20224 ఎన్నికలలో వరుసగా నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధాన మంత్రి పీఠం అధిరోహించారన్నారు. మోడీ నాయక త్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ప్రపంచంలో ఇండియాను నెంబర్ వన్ స్థాయికి తీసుకుని వస్తున్న ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని కొని యాడారు. మోడీ బలహీనపడితే దేశం బలహీన పడ్డట్లుగా ఇవాళ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి వరుసగా మూడోసారి ప్రధానమంత్రి అయ్యింది జవహర్ లాల్ నెహ్రూ తర్వాత మోడీయే అన్నారు. బీజేపీ పార్టీ సభ్యత్వం అంటే మన ప్రాచీనసంస్కృతి, సంప్రదాయాలు భారతజాతి ఔన్నత్యం వీటన్నిటిని ముందుకి కొనసాగించాలి అంటే మోడీకి, బిజెపి పార్టీకి మరింత బలం అవశ్య మన్నారు. ఇందులో భాగంగానే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జనసాంద్రత , భౌగోళిక విస్తీర్ణంలో అతి పెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో తాను ఈ మూడు నెలల కాలంలో 20 శాతం కూడా తిరగలేకపోయానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 1/8 వంతు జనాభా మల్కాజిగిరి లోనే ఉన్నారని తెలిపారు. మల్కాజిగిరి ఒక మినీ ఇండియా అని, ఇక్కడ పార్టీ బలంగా ఉంటే, రాష్ట్రం మొత్తం మీద కూడా ఇంపాక్ట్ చాలా బలంగా ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చిన ప్రజలు మల్కాజిగిరిలోనే ఎక్కువగా ఉన్నారని, కాబట్టి బీజేపీ సభ్యత్వాలు కూడా 10 లక్షలకు మించి పూర్తి చేయాలని టార్గెట్ గా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఇది ఒకరితో అయ్యేది కాదు, కాబట్టి ఎంపీ ఎన్నికల్లో తన విజయం కోసం ఎలా అయితే మీకు మీరుగా ఎలా ఇంటి ఇంటికి తిరిగారో.., ఎక్కడికక్కడ మీటింగ్ లు పెట్టుకుని ఎలా ఓట్లు వేయించి బీజేపీకి భారీ మెజారిటీ తీసుకుని వచ్చారో... అలాగే పార్టీ సభ్యత్వాలు కూడా చేయించా లని ఆయన పిలువునిచ్చారు. 'హైడ్రా' అడ్డం పెట్టుకుని చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లలో పేద, మధ్యతరగతి ఇళ్ళ కూల్చివేతకు దిగడం అన్యాయమన్నారు. నేను ఉన్నంత వరకు మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడు కుంటాను. మీరు భయపడాల్సిన అవసరం లేదని ఎంపీ ఈటెల రాజేందర్ భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, ఉమా మహేశ్వరి, మాజీ కౌన్సిలర్లు గౌలీకర్ ఆనంద్, డాక్టర్ నరసింహ గౌడ్, మల్కాజిగిరి కన్వీనర్ డీఎన్ వెంకటేష్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, మడి పడిగ జగధీష్ గౌడ్, మల్లేష్ యాదవ్, సాయి సురేష్, శ్రీకాంత్, జగదీష్ చారీ, సంతోష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రోలెక్స్ గణేష్ జన్మదిన వేడుకలు



మౌలాలి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షుడు రోలెక్స్ గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పిల్లి నర్సింగ్ రావు నగర్ లోని తన నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించి, హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారం దరి సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకను ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే, ఆయనకు కేక్ తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించి బర్త్ డే గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ..తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు రెడ్డి ఆదినారాయణ ముదిరాజ్, గౌలీకర్ శైలేంధర్, వంశీ ముదిరాజ్, గౌలీకర్ దినేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల బదిలీలతో స్ట్రీట్ నెంబర్ 16 రోడ్డు పనుల జాప్యం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్ట్రీట్ నెంబర్ 16 లో నూతన సీసీ రోడ్డు పనులు జిహెచ్ఎంసి అధికారుల బదిలీలతో ఆలస్యం అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ శనివారం పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ కు బస్తీ వాసులు ఫిర్యాదు చేయడంతో, ఆమె ఆదేశానుసారం రామన్ గౌడ్ రోడ్డును పరిశీలించారు. జిహెచ్ఎంసి అధికారులు ఈఈ పేర్రాజు, డి ఈ ప్రవీణ్ ఏఈ దివ్య ల బదిలీలతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. కాంట్రాక్టర్ ఆరోగ్యం సైతం సరిగా లేకపోవడం, వరుసుగా కురుస్తున్న వర్షాలు ఆలస్యానికి కారణం అవుతున్నట్లుగా మున్సిపల్ అధికారులు రామన్ గౌడ్ కి తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించాలని, పెడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తునేపథ్యంలో బస్తీ వాసులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు చెప్పారు. కనుక నూతనంగా వచ్చిన డి ఈ సంజయ్, ఏఈ చంద్రశేఖర్ లు వర్క్ ఇన్స్పెక్టర్ రాముతో కలిసి పనులను ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఇప్పటికే నెల రోజులు దాటినందున, ఇకమీదట ఆలస్యం అయ్యేందుకు అవకాశం ఉండకూడదు అని నూతన అధికారులకు సూచించారు. బస్తీ వాసుల ఇబ్బందుల దృాఎష్ట్యా పనులు వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ ఆదేశించినట్లుగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ ,జావిద్, మహేష్ కుమార్, అభిషేక్ రెడ్డి, అలీ హుస్సేన్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



కాప్రా,మేజర్ న్యూస్..శ్రీభావనారుషి కో-అపరేటీవ్ హౌజింగ్ సోసైటీ అధ్వర్యంలో శనివారం అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ12వ వర్ధంతి వేడుకలు పద్మశాలి టౌన్ షిప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సోసైటీ అధ్యక్షులు సీత ఆంజనేయులు,ఉపాధ్యక్షులు అతినగరం సుదేష్ ,కోశాధికారి అవ్వారు రామకృాఎష్ణ,లు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ఎన్నటీకి మరలేమని కోనియాడారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యవర్గ సభ్యులు వీడేం సుదర్శన్,వసుధ లతో పాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గోన్నారు.

# మురుగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ ఆల్వాల్ డివిజన్ లోని జానకి నగర్ కాలనీ లో నెలకొన్న మురుగునిటీ సమస్యని వీలైనత త్వరగా పరిష్కరిస్తామని స్థానిక కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. శనివారం ఆమె డివిజన్లో ని జానకినగర్ కాలనీ లో యాదగిరి, సాజిద్ లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కల్సి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జానకి నగర్ లో ఉన్న పార్క్ ఫ్లోరింగ్,మురుగునిటీ సమస్య చాలా కాలంగా పెండింగ్ లో ఉందని ఆమెకు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.స్పందించిన కార్పొరేటర్ వీలైనత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం చిన్నారాయని చెరువులు పేరుకొని ఉన్న గుర్రపు దెక్కను, పిచ్చి మొక్కలను తొలగించే పనిని పర్యవేక్షించారు.

## శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞమహెూత్సవాన్ని జయప్రదం చేయండి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనప్రాంగణం ఉప్పల్ భగాయత్ పిల్లర్నెం 808 శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం నేడు (సెప్టెంబర్22)న ఘనంగా నిర్వహిస్తున్నారు. అధ్యక్షులు బొడ్డుపల్లి రవి ప్రశాంత్ చారి,ప్రధా నకార్యదర్శి పబ్బోజు బిక్షపతి చారి, మహేశ్వరం సూర్యప్రకాశ్ చారి(కోశాధికారి), ఉపాధ్యక్షులు చొప్పదండి రామకృష్ణ యజ్ఞకమిటీ సభ్యులు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.చొప్పదండి లక్ష్మి నారాయణచారి-ఈశ్వరమ్మ దంపతులు అన్నదానం నిర్వహిస్తు న్నారు.ఈమేరకు బొడ్డుపల్లి సుందర్ తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం వెల్ఫేర్ ట్రస్టు ప్రధానకార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు.

# నేడు విశ్వకర్మ భగవానుని యజ్ఞం : వేములవాడ మదన్ మోహన్



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : నేడు ఆదివారం సెప్టెంబర్ 22 ఉదయం 6గం.లనుండి సాయంత్రం 6గం.లవరకు ఉప్పల్భగాయత్లో విశ్వకర్మ భగవానుని యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం ,వెల్ఫేర్ ట్రస్టు ఉపాధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.వేదపారాయణం, అఖండప్రతిష్ట, ధ్వజారోహణం, హస్తకళాప్రదర్శన,శ్రీవిరాట్ విశ్వకర్మ భగవానుని అభిషేకం, ,విశేష అలంకరణలు, పల్లకీసేవ, మహాసభ,విశ్వకర్మ లడ్డూవేలం, అన్నదానం ..తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మను,మయ,త్వష్ట,శిల్పి ,విశ్వజ్ఞ బ్రహ్మలు సమాజపురోభివృద్ధికి అనాదికాలం నుండి నేటివరకు సేవలు అందిస్తున్నారని వేములవాడ పేర్కొన్నారు. సామూహిక విశ్వకర్మ యజ ంలో పాల్గొనడం ద్వారా పంచబ్రహ్మవారసులైన విశ్వబ్రాహ్మణవంశీయుల మధ్య ఐక్యత, సంస్కృతి సంప్రదాయల వైభవం కొనసాగుతుందన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. మౌలాలిలో సయ్యద్ ఇక్బాల్ అధ్వర్యంలో .జసీన్ ఈ మిలాద్ ఉన్ నబీ కార్యక్రమానికి చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్య అతిధిగా హజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకలు నాగిళ్ల బాల్ రెడ్డి,కెశెట్టి ప్రసాద్,వెంకట్ రెడ్డి ,ముస్లీం మతపెద్దలు,ఇతర నాయకులు పాల్గోన్నారు.

# తెలుగు విశ్వ విద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

- తెలంగాణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్
- స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి నీ రేవంత్ ప్రభుత్వం అవమానించడం సరికాదు.
- తెలుగు వారి ఆత్మాభిమానం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి నీ అవనించారు.
- పొట్టి శ్రీరాములు కేవలం ఆంధ్రులకే సంభందించిన వ్యక్తిగా భావించడం సరికాదు.
- ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోక పోతే తీవ్ర ఆందోళన చేస్తాం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు నే కొనసాగించాలని తెలంగాణ ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, పొట్టి శ్రీరాములు మనమరాలు వేదిక, అనురాధముని మనవరాలు కుంద ప్రతిభ లు మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును తెలుగు యూనివర్సిటీకి తొలగించడం ఆయనను తీవ్రంగా అవమానించడమే నన్నారు. మద్రాస్ కేంద్రంగా ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఆయన స్మారక కేంద్రాన్ని తమిళనాట ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి నిధులు ఇస్తుండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఆయనను అవమానించడం ఏమిటని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు గారు కేవలం ప్రత్యేక రాష్ట్రం కోసం మాత్రమే కాకుండా దేశం కోసం స్వాతంత్ర సంగ్రామం లో కూడా పాల్గొన్నారని , హరి జనోద్ధరణ కోసం ఎంతో కృాఎషి చేశారని తెలిపారు .సురవరం ప్రతాపరెడ్డి గొప్ప వ్యక్తే అయినా ప్రస్తుతం పొట్టి శ్రీరాములు పేరున ఉన్న యూనివర్సిటీకి ప్రతాపరెడ్డి పేరును పెట్టడం తగదని అన్నారు. ఆయనపై గౌరవం ఉంటే ప్రభుత్వం ఇతర పథకాలకు ఆయన పేరును పెట్టవచ్చు కదా అని అన్నారు . ప్రభుత్వం వైశ్యులను కించ పరిచే విధంగా నిర్ణయం తీసుకుందన్నారు. పొట్టి శ్రీరాములు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాదని తెలుగు ప్రజల అందరి గుండెల్లో నిలిచిపోయే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాక తెలుగు ప్రజల ఆత్మాభిమానం కోసం 56 రోజులపాటు నిరాహార దీక్ష చేసి అమరులైన ఆయన పట్ల ప్రభుత్వం వ్యవహరించే తీరు ఇదేనా అంటూ నిలదీశారు. తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం మాత్రమే పొట్టి శ్రీరాములు పోరాటం చేశారనీ, ఎక్కడైతే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశారో అక్కడ పొట్టి శ్రీరాములు గారి కి ప్రత్యేక స్మారక భవనం వుందనీ ...కానీ ఇక్కడ తెలుగు రాష్ట్రం లో వున్న యునివర్సిటీ కి పేరు ను తొలగించడం చాలా అవమాన కరమైన విషయం అన్నారు. ఆ మహనీయుడు చేసిన పోరాటం మూలంగానే ఇప్పుడు తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు ,గౌరవం వచ్చిందనీ అలాంటి గొప్ప వ్యక్తి కి గుర్తుగా ఒక యునివర్సిటీ కి పెట్టిన పేరు ను కూడా చరిత్ర లోనుంచి తొలగించడం చాలా అవమానకరమైన చర్య అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని యధావిధిగా తెలుగు యూనివర్సిటీకి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం వైశ్యుల పట్ల వివక్ష ప్రదర్శిస్తుందా అన్న అనుమానం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే మండలాల వారీగా తమ సంఘాల నేతలు నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రతిజ్ఞ చేశారు.... త్వరలోనే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. సమావేశం అనంతరం తమ నిరసనను తెలియజేస్తూ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కి వినతి పత్రం అందజేశారు.సమావేశం లో అవోఫా నగర శాఖ అధ్యక్షుడు నమః శివాయ , వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ ,ఆర్య వైశ్య చైతన్య పోరాట సమితి సంఘం జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# నాట్యగురువులకు జీవీఆర్ పురస్కారాలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : నాట్యగురువులు, రంగస్థల వ్యాఖ్యాతలకు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ పురస్కారాలను ప్రదానం చేయనున్నది. ఈమేరకు సంస్థ చైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి తెలిపారు. రేణుకా ప్రభాకర్ (మంజీరా) , టీవీశిరీష (నృత్యాంజలి), క్రాంతినారాయణ్(క్రాంతి), అర్చనాగుత్తి(అర్చన), శేషభట్టార్ రజిత ఆచార్య(శ్రీలక్ష్మి నారాయణ)- నృత్యగురువులను సత్కరించ నున్నారు. బీవీపీ శ్రీలత, యం.రమ ణా చారి, కే.సుధామయి, బుర్రామోహనక్రిష్ణ, నీరజ అనకాపల్లి-రంగస్థల వ్యాఖ్యాతలను సత్కరించను న్నారు.డా. కేవీం˘మణాచారి, చింతలపూడి త్రినాథరావు,వడ్లకొండ వెంకట్రావు, నిర్మలాప్రభాకర్, డా.టీకే సుధీర్,యం.సుమలత,,విశ్వైకలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని జీవీఆర్ తెలిపారు.

# ఇక ఇంకుడు గుంతలు తప్పనిసరి..!

- ప్రతి నల్లా వినియోగదారుల ఇంటి ప్రాంగణాల్లో జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారం
- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోని క్యాన్ నంబర్లపై దృష్టి
- అక్టోబర్ 2 నుంచి స్పెషల్ డ్రైవ్
- భూగర్భ జలాలు పెంపొందించే దిశగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి సరికొత్త ప్రణాళికతో సిద్ధం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అత్యంత వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం కాంక్రీట్ జంగిల్గా మారుతూ వాన చినుకు నేలలో ఇంకే పరిస్థితి లేకపోవడంతో ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను పెంపోందించే దిశగా జలమండలి అడుగులేస్తోంది. ఇటీవల వేసవిలో మహానగరానికి తాగు నీరు అందించే జలాశయాల్లో నీటి మట్టం అడుగంటడంతో అత్యవసర పంపింగ్తో డెడ్స్టోరేజీ నుంచి తరిలించి తాగు నీటి అవసరాలు తీర్చినా.. నగరంలో భూగర్భ జలాలు పడిపోవడంతో గృహ అవసరాలకు సైతం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా భారం జలమండలిపై పడింది. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సరికొత్త ప్రణాళికతో ముందుస్తు కార్యాచరణకు సిద్ధమయ్యారు.

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత..** మహానగంలో నీటి సంరక్షణ చర్యల ద్వారా ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ఇప్పటికే నల్లా కనెక్షన్ ఉన్న వారితో పాటు కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారి ఇంటి ప్రాంగణంలో ఇంకుడుగుంతల ఏర్పాటు తప్పని సరి అన్న అంశంపై జలమండలి దృష్టి సారించింది. మహాత్మ గాంధీ జయంతి అక్టోబర్ 2న పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మార్గదర్శకత్వంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పథకంలో భాగంగా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతఅనే పేరుతో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించాలని నిర్ణయించింది. ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి అర్హత కలిగిన జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారాన్ని జలమండలి అందించనుంది. ప్రభుత్వ నిబందనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీరణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి. నల్లా కనెక్షన్కు సంబంధించిన పర్మిషన్ లెటర్ లో సైతం ఇంకుడు గుంతల ఏర్పాటు షరతు ఉంటుంది. అయితే భవన నిర్మాణం సమయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నా.. కాలక్రమేణా దాన్ని పునరుద్ధరించుకోవడంలో ఆసక్తి చూపని వాళ్లను, మరి కొందరు అసలు ఇంకుడు గుంతలు నిర్మాణమే చేపట్టకుండానే ఇళ్లు నిర్మించుకున్నట్లు జలమండలి గుర్తించింది.

**ఇప్పటికే కొనసాగుతున్న సర్వే..** ఈ ఏడాది వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఇంకుడు గుంతల సర్వే కోసం జలమండలి ఒక అప్లికేషన్ రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చింది. 300 చదరపు మీటర్లు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రాంగణాలు గల వినియోగదారుల క్యాన్ నంబర్ల ఆధారంగా ఇంకుడు గుంతల స్థితిగతులపై సర్వే చేపట్టింది. ఈ ఏడాది 14 జూన్ నుంచి సర్వే నిర్వహిస్తోంది. మొదటి విడతలో సుమారు 42,784 గృహ సముదాయాల ప్రాంగణాలు తనిఖీ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా సెప్టెంబర్ 18 నాటికి 25,578 ప్రాంగణాలు తనిఖీ చేయగా వాటిలో 12,446 ప్రాంగాణాలు ఇంకుడు గుంతలు కలిగి ఉన్నటు, మిగిలిన 13,132 ప్రాంగణాలు ఇంకుడు గుంతలు లేనివిగా గుర్తించింది. తాజాగా స్పెషల్ డ్రైవ్ ముమ్మరం చేసేందుకు జలమండలి సిద్ధమైంది. ఇక డివిజన్ను ఒక యూనిట్గా పరిగణించి తనిఖీలు ముమ్మరం చేయనుంది. ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేస్తూ 300 చదరపు మీటర్లు, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న బహుళ గృహ సముదాయాలతోపాటు వ్యక్తిగత గృహాల డేటా సేకరించి.. ఆ వివరాల్ని ప్రత్యేక యాప్ లో పొందుపర్చనుంది.



**రెట్టింపు చార్జీలు తప్పవు!..** తమ ఇంటి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించకుండా వచ్చే ఏడాది 2025 జనవరి నుంచి వాటర్ ట్యాంకర్ బుక్ చేసుకునే వినియోగదారుల నుంచి రెట్టింపు ఛార్జీలు వసూలు చేయాలని జలమండలి నిర్ణయించింది. కేవలం వినియోగదారుల ప్రాంగణాల్లో గల బోర్లలో భూగర్భ జలాలు పెంచేందుకు ఇలాంటి కఠిన నిర్ణయం అమలు పర్చేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మే నెల వరకు అత్యధికంగా ట్యాంకర్లు బుక్ చేసిన వినియోగదారులను ఇప్పటికే జలమండలి గుర్తించింది. మొదటగా వారి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రోత్సహించనుంది.

**శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణం..** హైదరాబాద్ లో భూగర్భ జలాలు క్షీణత లేకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టే విధంగా జలమండలి తమ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది. ఇందుకోసం 18 ఎన్జీవోల ప్రతినిధుల్ని రంగంలోకి దింపి వినియోగదారులకు అవగాహన కల్పిస్తోంది. ఈ అవగాహన కార్యక్రమాలను కోర్సిటీతో పాటు ఓఆర్ఆర్ వరకు విస్తరించనుంది. ఇంకుడు గుంతలు, ఇంజెక్షన్ వెల్స్ కోసం ముఖ్యమైన పబ్లిక్ స్థలాలను గుర్తించనుంది. సరైన శాస్త్రీయ పద్ధతులు, భద్రతా చర్యలతో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచిస్తోంది.

**ఇక వినియోగదారులకు లేఖలు..** ఇంకుడు గుంతల సర్వే నివేదికల ప్రకారం ప్రత్యేక యాప్లో పొందుపర్చిన డేటా ఆధారంగా డివిజన్ స్థాయి అధికారులు తమ పరిధిలోని వినియోగదారులకు అడ్వైజరీ లేఖలు జారీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయనుంది. ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించడం, ఒకవేళ పాడైతే వాటికి రిపేర్ చేయడం, వాటిని మెయింటెన్ చేయాలని లేఖలో సలహాలు ఇవ్వనుంది. ఒకవేళ వినియోగదారులు పైన పేర్కొన్న సూచనలను పాటించడంలో విఫలమైతే.. వచ్చే ఏడాది నుంచి ట్యాంకర్ల బుకింగ్ సందర్భంగా రెట్టింపు ఛార్జీల భారం పడే అవకాశాలు ఉన్నాయి.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**-బీజేపీ సీనియర్ నేత రాంబాబు**

**ఈ నెల 28న చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు : కిరణ్**



మౌలాలి,మేజర్ న్యూస్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని బీజేపీ సీనియర్ నేత రాంబాబు అన్నారు. తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీన ఏర్పాటు చేయబోయే చాకలి ఐలమ్మ విగ్రహా నిర్మాణ పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు.తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు పందికొండ కిరణ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాంబాబు మాట్లాడుతూ..చాకలి ఐలమ్మ పోరాటం, ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రజక సంఘం అధ్యక్షుడు పందికొండ కిరణ్ మాట్లాడుతూ...వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఈ నెల 28 వ తేదీన ఆమె విగ్రహాన్ని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని, అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డిఎన్ వెంకటేష్, నరేంద్ర యాదవ్, దొమ్మాటి సంతోష్ కుమార్, దేవదాస్, ఉడుత నవీన్ కుమార్, అనిపెద్ది సాయిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, బొట్టు శంకర్, శ్రీకాంత్, అఖిల్ సింగ్, డీ.మహేష్, రజక సంఘం నాయకులు రమేష్,రాజేష్, దుర్గా ప్రసాద్, జగధీష్, బాలరాజు, నాగరాజు, కొండన్న, అరుణ్, రవి, రామానంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నార

# మూత్రశాల తొలగించడంపై హర్షం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ ; సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయం వెనుక వైపు ఉన్న మూత్రశాలను తొలగించి ఎన్నో ఏళ్లుగా స్థానికులు పడుతున్న ఇబ్బందులు తొలగించారని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు త్రికాల మనోజ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ ప్రత్యేక చొరవ తీసుకుని జీహెచ్ఎంసీ అధికారులను ఒప్పించి వాటిని తొలగించడం పట్ల ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణాలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన మహంకాళి దేవాలయం పక్కనే మూత్రశాలలు ఉండటంతో ఇక్కడికి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగేదని ఆయన చెప్పారు. అలాగే మూత్రశాలల పక్క నుంచే సుమారు 300 కుటుంబాలు నివసించే నాకాబజార్ బస్తీ ఉందని మహిళలు, విద్యార్థినులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఇప్పుడు బస్తీ ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. తీవ్రమైన దుర్గంధంతో స్థానిక ప్రజలు కొన్ని దశాబ్దాల నుంచి ఇబ్బందులు పడుతూ వచ్చారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అనేక మంది ప్రజాప్రతినిధులు వీటిని తొలగిస్తామని మాట ఇచ్చినా విఫలమయ్యారని కోట నీలిమా ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. బట్టల బజార్కు వచ్చే వినియోగదారులు, పనిచేసే సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నయంగా మరో చోట మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఆయన జీహెచ్ఎంసీ అధికారులను కోరారు.

# కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి : బాలపీరు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగ ళ్ళఎల బాలపీరు డిమాండ్ చేశారు. శనివారం బాచుపల్లి మండలంలోని ప్రశాంత్ గోల్డ్ హీల్స్ ప్రగతి నగర్ లో 19-09-2024 న మధ్యాహ్నం 3.30 నిమిషాలకు కురుమూర్తి కె.జి.ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ భోజనం చేస్తున్నాడు. అన్నం గొంతులో అడ్డం పడ్డ సమయంలో తనతో పాటు ఉన్న మోహన్ అనే వ్యక్తి వాటర్ బాటిల్ ఇస్తున్నాడు. అక్కడే ఉన్న దండు స్వామి, వరికుప్పల, దశరథ అనే ఇద్దరు వ్యక్తులు ఏంటి వాడికి నీళ్ల బాటిల్ ఇచ్చేది కులం తక్కువ మాదిగ నా కొడుకు అని అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకు చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్ బాలపీరు డిమాండ్ చేశారు.

# దివంగిత సుజాత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : పార్టీ కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొనే సుజాత మరణం చాలా బాధాకరమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ఇటీవల బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మరణించారు. కాగా శనివారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో సుజాత భర్త రవి కుమార్, ఇద్దరు చిన్న కుమార్తెలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు ఉన్నారు.

# వెన్నెముక శస్త్రచికిత్సల్లో కొత్త శకం

- రోబో సాయంతో అత్యంత కచ్చితత్వంతో స్క్రూల బిగింపు
- మోడళ్ల మీద శస్త్రచికిత్సలు చేసిన వైద్య నిపుణులు
- కిమ్స్ ఆస్పత్రి సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ మానస్ పాణిగ్రాహి



హైదరాబాద్, మేజర్ న్యూస్: వెన్నెముక అనేది చాలా సున్నితమైన ప్రాంతం. దీని శస్త్రచికిత్సల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇంతవరకు ఉన్న రోబోలను మెదడు, ఇతర భాగాల శస్త్రచికిత్స లకు ఉపయోగించేవారు గానీ, వెన్నెముకకు మాత్రం ఉపయోగించలేదు. ఇప్పుడు సరికొత్తగా వస్తున్న రోబోలకు మరింత కచ్చితత్వం ఉండడంతో... వెన్నెముక శస్త్రచికిత్సలలోనూ వినియోగించేందుకు అవకాశం లభించింది. ఇలాంటి అత్యాధునిక పద్ధతులపై నగరంలో జరిగిన నాలుగు రోజుల స్పైన్ సర్జరీ సదస్సులో విస్తృఎతంగా చర్చించారు. న్యూరో స్పైన్ సర్జన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వార్షిక సమావేశం, వర్క్ షాప్ నిర్వహించారు. సుమారు 450 మందికి పైగా న్యూరోసర్జన్లు హాజరైన ఈ సదస్సులో ప్రధానంగా వెన్నెముకల శస్త్రచికిత్సలు, రేడియేషన్, లేజర్ శస్త్రచికిత్సలపై చర్చించారు. ఈ విషయాలను కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ మానస్ పాణిగ్రాహి మీడియాకు తెలిపారు. వెన్నెముక శస్త్రచికిత్సలకు రోబోల వినియోగం తొలిసారిగా ఇప్పుడే అందుబాటు లోకి వచ్చింది. గతంలో వీటి కచ్చితత్వం అంతగా ఉండకపోవ డంతో మైక్రోస్కోప్ల ద్వారా మరింత పెద్దగా లోపలి భాగాలను చూసి శస్త్రచికిత్సలు చేసేవాళ్లం. ఇప్పుడు మెరుగైన రోబోలు రావడంతో కచ్చితమైన దిశలోనే స్క్రూలు అమర్చేందుకు వీలు కుదురు తోంది. ఈ విషయాలను మూడు కంపెనీలకు చెందిన రోబోల ద్వారా మోడళ్ల మీద శస్త్రచికిత్సలు చేయిస్తూ వర్క్ షాప్లో వివరించాం. ఇంతకుముందు ఎక్స్ రే ద్వారా మాత్రమే చూసేవాళ్లం. అది 2డి వ్యూ మాత్రమే ఇస్తుంది. అది 100% కచ్చితం కాదు. తర్వాత నేవిగేషన్ టెక్నాలజీ గత పదేళ్లుగా కొంత ఉపయోగపడింది. అది కూడా ఇప్పుడు పోయి రోబోటిక్ టెక్నాలజీ వచ్చింది. రోబోటిక్ ఆర్మ్ సాయంతో స్క్రూలు ఎలా పెట్టాలో కచ్చితంగా నిర్ణయించగలుగుతున్నాం. సీ ఆర్మ్ అవసరం కూడా రావట్లేదు. వరాప్లో ఇటలీ నుంచి తెప్పించిన మోడళ్ల మీద రోబోలు, ఎండోస్కోప్ సాయంతో శస్త్రచికిత్సలు చేయించాం. వెన్నెముక అనేది చాలా చిన్న ప్రాంతం కాబట్టి అక్కడ రేడియేషన్ ఇవ్వడం కూడా కష్టమయ్యేది. కానీ ఇప్పుడు ఎంఆర్ లైనక్స్ ఉపయోగించబట్టి రేడియేషన్ ఇవ్వడం కూడా సులభమవుతోంది. ఇతర ఆరోగ్యకరమైన ప్రాంతాలు ప్రభావితం కాకుండా, కేవలం అనారో గ్యం ఉన్న ప్రాంతానికే రేడియేషన్ ఇవ్వగలుగు తున్నాం. మనం ఊపిరి తీసుకునేటప్పుడు వెన్నెముక కదులుతుంది. అందువల్ల రేడియేషన్ ఇవ్వడం అంత సులభం కాదు. ఇప్పుడు ఎంఆర్ లైనక్స్ కారణంగా కదిలే భాగాలకు కూడా కచ్చితంగా రేడియేషన్ ఇవ్వగలు గుతున్నాం. ఇంతకుముందు స్పైన్ సర్జరీ చేయించు కోవాలంటే భయపడేవారు. ఆ తర్వాత ఇక నడవలేమని అనుకునేవారు. దాంతో కాళ్లు, చేతులు, మూత్రవిసర్జన లాంటివి పూర్తిగా ఇబ్బంది పడుతున్నప్పుడే వెన్నెముకకు శస్త్రచికిత్సలు చేయించుకునేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ మారడంతో శస్త్రచికిత్సల వల్ల ముప్పు తగ్గింది. అందువల్ల ప్రారంభదశలోనే శస్త్రచికిత్స చేయడం ద్వారా ఆయా శరీర భాగాలకు భవిష్యత్తులో ఇబ్బంది కలగకుండా నయం చేయగలుగుతున్నాం. వెన్నెము కల మీద కణితుల్లో 97-98% ఎందుకొస్తాయో కూడా తెలియదు. మిగిలిన 2-3% మాత్రమే జన్యుపరమైన కారణాలతో వస్తాయి. ఇంతకు ముందు కంటే ఇప్పుడు త్వరగా కణితులు బయటపడుతున్నాయి. గతంలో ఎక్స్ రే ద్వారా మాత్రమే చూసేవారు. ఇప్పుడు ఎంఆర్ఐ అందుబాటులోకి రావడంతో త్వరగా గుర్తిస్తున్నారు. ఎవరికైనా మందులకు లొంగని వెన్నునొప్పి, నడవడం కష్టం కావడం, చేతులు కదిలించలేక పోవడం, మూత్ర విసర్జనను నియంత్రించ లేకపో వడం లాంటి సమస్యలొస్తే వెన్నెముకకు పరీక్ష చేయించుకోవాలి.

# భారత సమ్మిళితాభివృద్ధికి మనవంతు చేయూతనిద్దాం

## కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ వార్షిక కోలాక్వీలో అభిప్రాయపడ్డ వక్తలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశం కోసం సమగ్ర విధానాలను రూపొందించి, దేశ సమ్మిళితాభివృఎద్ధికి మనవంతు చేయూతనిద్దా మని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ద్వైవార్షిక కొలాక్వీలో భాగంగా శనివారం 'భారతదేశం కోసం సమగ్ర విధానాలు'అనే అంశం పై ముఖాముఖి చర్చలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విభిన్న రంగాలకు చెందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర నిపుణులు, ఉన్నతాధికారులు పాల్గొని. ఆయా అంశాలపై తనదైన శైలిలో పరిష్కార మార్గాలు చూపడంతో పాటు పలు సూచనలు చేశారు. తొలుత, ఈ కార్యక్రమాన్ని పబ్లిక్ పాలసీలో మహిళలు, ఆర్థిక రంగ భవిష్యత్తు, డిజిటల్ పాలన, వాతావరణ మార్పులు, పర్యావరణ–సామాజిక పాలన అనే అంశాలు కౌటిల్యా పబ్లిక్ పాలసీ విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. ఆ తరువాత ఆయా ప్రత్యేక అంశాలపై విడివిడి ముఖాముఖి చర్చలు (ప్యానెల్ డిస్కషన్స్) నిర్వహించారు. ఆర్థిక రంగ భవిష్యత్తుపై నిర్వహించిన చర్చలో డాక్టర్ రతిన్ రాయ్, చేజ్ ఇండియా ఉపాధ్యక్షుడు కౌశల్ మహన్, ఐఆర్సీఎస్ పూర్వ అధికారి పర్మిలా చావలీ పాల్గొన్నారు.పబ్లిక్ పాలసీలో మహిళలు అనే అంశంపై వీ వాబ్ అసోసియేట్ డైరెక్టర్ శాంతలా వీగాస్, తెలంగాణ ప్రభుత్వ పూర్వ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత, హెర్టీ స్కూల్ ప్రొఫెసర్ డాక్టర్ ముజుహీద్ షేక్ పాల్గొన్నారు.డిజిటల్ గవర్నెన్స్ చర్చలో రేజర్ పే ఇండియా డైరెక్టర్ శరణ్య గోపీనాథ్, డెలాయిట్ సీఐవో సుదీర్ఘ నీరసినేని, నాస్కామ్ ఫౌండేషన్ డైరెక్టర్ విక్రమ్ పాటిల్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్–ఐఏఎస్ పాల్గొన్నారు. వాతావరణ మార్పులపై జరిగిన చర్చలో అశోక్ లేలాండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ అలోక్ వర్మ, సంబోధి డిప్యూటీ ఉపాధ్యక్షుడు అభిషేక్ శర్మ, గ్రాంట్ థార్న్ టన్ భారత్ ఎల్ఎల్ పీ డైరెక్టర్ మోహన్ కుమార్ పాల్గొన్నారు.అప్పటికే ఆయా అంశాలపై పత్ర సమర్పణ చేసిన విద్యార్థులు నిపుణుల అభిప్రాయాలను ఆలకించడంతో పాటు సలు సందేహాలను అడిగి నివృఎత్తి చేసుకున్నారు. కౌటిల్యా స్కూల్ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, పలువురు ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ ఒకరోజు ప్రత్యేక చర్చాగోష్ఠిని విజయవంతం చేశారు.

# ఆటలలో శ్రీనిధి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

- అండర్ 14-17 లో 8 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి
- రన్నర్స్‌గా కబడ్డీలో బాలికలు

హైదరాబాద్, మేజర్ న్యూస్; హైదరాబాద్ లో రాయిదుర్గం ప్రభుత్వ స్కూల్ లో నిర్వహించిన ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి టోర్నమెంట్ లో మొత్తం 30 స్కూల్స్ నుంచి విద్యార్థులు పాల్గొనగా ఖాజాగూడ శ్రీనిధి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ చూపారు. శేరిలింగంపల్లి ఎస్జీఎఫ్ జోనల్ సెక్రటరీ జైపాల్ రెడ్డి టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. నిరంతరం విద్యార్థుల అభ్యున్నతికి కృఎషి చేస్తున్న స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర రావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ పర్యవేక్షణలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి, వైస్ ప్రిన్సిపాల్ రాణి, ఇంచార్జ్ రవి, పిఇటి లు నారాయణ, అంజి, ఇతర ఉపాధ్యాయుల శిక్షణ లో విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారు. ఎస్జీఎఫ్ జోనల్ టోర్నమెంట్ కబడ్డీ లో బాలికల అండర్ -17 రన్నర్స్ గా నిలిచారు. బాలికలు, బాలురు అండర్ 14-17 లో 8 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి అరహత పొందారు. క్రీడలలో రాణించిన



విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపింది. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించేలా విద్యార్థులకి మరింత ఉత్తమ శిక్షణ ఇస్తామని ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు.

# పోటాపోటీగా గణేష్ లడ్డూ వేలం పాట

- బజరంగ్ వినాయక భక్త బృందం లడ్డూ రూ.4,20,000లకు
- లడ్డును దక్కించుకున్న రంభప్ప గారి శ్రీనివాసరావు (ఆర్టిఏ)



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను దక్కించుకునేందుకు యూత్ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. బజరంగ్ వినాయక భక్త బృఎందం ఆధ్వర్యంలో చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాట రసవత్తరంగా సాగాయి. బజరంగ్ వినాయక భక్త బృఎందం గణేష్ మండపం వద్ద లడ్డూను నాలుగు లక్షల ఇరవై వేలకు రూపాయలకు రంభప్ప గారి శ్రీనివాసరావు (ఆర్టిఏ) దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ వినాయక భక్త బృఎందం సభ్యులు పాల్గొన్నారు.

# అనాథ ఆశ్రమంలో నిరాడంబరంగా సినీ హీరో కార్తికేయ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సినీ హీరో కార్తికేయ గుమ్మకొండ జన్మదినంను శనివారం ఎల్బీనగర్ లోని శ్రీ కీర్తన అనాథ వృఎద్ధుల, బాలుర మరియు మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిరాడంబరంగా జరుపుకున్నారు. వృఎద్ధులు, చిన్నారుల మధ్య కార్తికేయ కేక్ కట్ చేసి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఆశ్రమంలో చిన్నారులు కంప్యూటర్ విద్యను నేర్చుకునేందుకు కావాల్సిన పరికరాలను విరాళంగా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ చిన్నారులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించడానికి ఆత్మ విశ్వాసంతో తమ వంతు కృఎషి చేయాలని అన్నారు. అనాథలు ఆత్మన్యూనతా భావాన్ని తమ దరి చేరనీయవద్దని ఆయన సూచించారు. బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనదని ఆయన అన్నారు. జీవితంలో ఉన్నత స్థితికి చేరుకున్న తరువాత తమ వంతుగా ఇతరులకు సహకారం అందించాలని కార్తికేయ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ జి.రజని విఠల్ రెడ్డి, డైరెక్టరు లోహిత రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, సీ.ఏ.ఓ ఏ. శేషారావు, కీర్తన ఫౌండేషన్ నిర్వాహకులు అనిల్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీ యువసేన యూత్ అసోసియేషన్ అధ్వర్యలో నిర్వహించిన వినాయక నిమర్జనం కార్యక్రమంలో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లు పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం రెబల్స్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజలో వారు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,ఎఎస్ రావునగర్ డివిజన్ కార్పోరేటర్ సింగిరెడ్డి శిరీషారెడ్డి,నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కాసం మహిపాల్ రెడ్డి,మొగిలి రాఘవరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# హైదరాబాదులో 13 నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ సదస్సు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ యువతీ, యువకులలో ఏర్పడే క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన అంశాలు, ఎదుర్కొనే సమస్యలు, వారికి చికిత్స ఇవ్వడానికి అందుబాటులోనికి వచ్చిన అత్యాధునిక క్యాన్సర్ చికిత్సా పద్దతులను నిశితంగా పరిశీలించడం, పరిశోధించడం, అవగాహన కలిపించడం కోసం ఏర్పాటు చేయబడిన స్వచ్ఛంద సంస్థ. ఇండోర్ కేంద్రంగా పని చేసే టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ లో పలువురు క్యాన్సర్ నిపుణులు, సామాజిక శాస్త్ర నిపుణులతో పాటూ పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భాగస్వాములుగా ఉన్నారు. టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ లలో వచ్చే క్యాన్సర్ కు సంబంధించిన అంశాలపై చర్చించడానికి, వాటికి అవగాహన కలిపించడానికి ఏటా నిర్వహించే జాతీయ కాన్ఫరెన్స్ ను ఈ సంవత్సరం హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. 13 వ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ పేరుతో హైదరాబాదులో 21-22 సెప్టెంబర్ లలో రెండు రోజుల పాటూ నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ లో దేశం నలుమూలలనుండి వచ్చిన క్యాన్సర్ స్పెషలిస్టులు, కాన్సర్ సర్వైవర్స్ లతో పాటూ పలువురు వైద్య నిపుణులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ కాన్ఫరెన్స్ ను మెడికల్ ఆంకాలజీ ఫోరం, టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కాన్ఫరెన్స్ ను నేటి ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డా. యన్ బీరప్ప, డైరెక్టర్, నిమ్స్ ప్రధానఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వళన ద్వారా ప్రారంభించారు. వీరితో పాటూ డా. లిజా రాజశేఖర్, డీన్, నిమ్స్, హైదరాబాదు వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డా. బీరప్ప మాట్లాడుతూ ఒకప్పుడు క్యాన్సర్ అంటే ఎంతో భయం ఉండేదని ముఖ్యంగా టీనేజ్ లోనికి అడుగుపెడుతున్న యువతీ, యువకులలో క్యాన్సర్ వచ్చిందంటే జీవితాంతం వారు భాదపడాల్సి రావడం లేదా ఇబ్బందులు ఎదుర్కొనడం జరిగేదని వివరించారు. శస్త్ర చికిత్స చేయాల్సి వస్తే తీసివేసిన అవయవాల లోపంతో ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చేదని తెలిపారు. అయితే ఈ రోజు అలాంటి పరిస్థితి లేదని ఎంతో ఆదునికమైన కీమో థెరపీ, రేడియేషన్ థెరపీ లాంటి చికిత్సా పద్ధతులు అందుబాటులోనికి వచ్చాయని తద్వారా అత్యంత పిన్న వయస్సులోనే క్యాన్సర్ భారిన పడిన యువతీ, యువకులు దీర్ఘకాలం స్వాంతనతో జీవించే పరిస్థితులున్నాయని అన్నారు. అనంతరం డా. రఘునందరావు, పాట్రన్, మెడికల్ ఆంకాలజీ ఫోరం మాట్లాడుతూ పిన్న వయస్సులో క్యాన్సర్ వచ్చినవుడు ఏర్పడే సమస్యలను పరిష్కరించేటవుడు పలు అంశాలను గుర్తు పెట్టుకొని చికిత్స అందించాల్సి వస్తుందని చెప్పారు. చివరగా డా. హేమంత్ మల్హోత్రా, పాట్రన్, టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ మాట్లాడుతూ యవ్వనంలో అవుడవుడే జీవితంపై ఎన్నో ఆశలతో జీవనాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకొని వెళ్తున్న వేళలో క్యాన్సర్ బారిన పడితే వారిలో ఏర్పడే మానసిక సంక్షోభాన్ని తాను చూసిన సందర్భాలను గుర్తు చేసుకొన్నారు. అవుడే పెళ్లి చేసుకొన్న 22, 23 ఏళ్ల యువకుడు క్యాన్సర్ వ్యాధిగ్రస్థుడుగా తేలితే అతని కుటుంభం పరిస్థితి, వారు రోగిని కాపాడుకోవడానికి పడే తాపత్రయం, వారిలో సదరు వ్యాధిగ్రస్థుడు భవిష్యత్తు జీవితంపై తలెత్తే సందేహాలు చూసిన తర్వాత ఇలాంటి వారి కోసం ప్రత్యేకంగా చికిత్సా విధానాలు అవసరమని తెలియజేయడానికి తాము టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. వీరితో పాటూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. కల్నల్ ప్రకాష్ చితాల్కర్, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ - డా. సదాశివుడు గుండేటి, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మెడికల్ ఆంకాలజిస్టు, నిమ్స్ - డా. కృుఎష్ణ మోహన్, కాన్ఫరెన్స్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు మెడికల్ ఆంకాలజిస్టు, బసవతరాకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లతో పాటూ రెండు తెలుగు రాష్ట్రాలు, దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పలువురు క్యాన్సర్ చికిత్స నిపుణులు (ఆంకాలజిస్టులు) పాల్గొన్నారు.

# సఫారీ కిడ్ ప్రీస్కూల్ రెండో కేంద్రం ప్రారంభం

## నగరంలో మరింత విస్తరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: చిన్న పిల్లల విద్యారంగంలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన సఫారీ కిడ్ ప్రీస్కూల్ అండ్ డేకేర్ హైదరాబాద్లోని బంజారాహిల్స్ ప్రాంతంలో తన రెండో కేంద్రాన్ని ప్రారంభించింది. భారతదేశం అంతటా ప్రపంచ స్థాయి పిల్లల విద్యను అందించాలనే సఫారీ కిడ్ మిషన్ లో ఈ విస్తరణ ఒక ముఖ్యమైన భాగం. 2005లో సిలికాన్ వ్యాలీలో స్థాపించిన సఫారీ కిడ్ అమెరికా, కెనడా, భారతదేశాలలో 50కి పైగా కేంద్రాలను కలిగి, ఈ రంగంలో అంతర్జాతీయ నాయకత్వ స్థానానికి ఎదిగింది. శనివారం

బంజారాహిల్స్ లో సఫారీ కిడ్ రెండో కేంద్రాన్ని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. నగరంలోని పిల్లల మెదళ్లను తీర్చిదిద్దడంలో నాణ్యమైన ప్రాథమిక విద్యకు ఉండే ప్రాధాన్యంపై ఒవైసీకి ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబించింది. హైదరాబాద్ నగర వాసిగా, పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు పెంపొందించేం దుకు పెరుగుతున్న నిబద్ధతను ఒవైసీ మద్దతు హైలైట్ చేస్తుంది.

ఈ విస్తరణ సందర్భంగా సఫారీ కిడ్ ఇండియా ఛైర్మన్ జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ,మా రెండో కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా హైదరాబాద్ నగరంలో మా ఉనికిని మరింత బలోపేతం చేయడానికి ఎంతగానో సంతోషిస్తున్నాము. ఈ విస్తరణ ఈ ప్రాంతం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అత్యున్నత నాణ్యత కలిగిన ప్రారంభ బాల్యవిద్య ను మరిన్ని కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావాలని మేము నిశ్చయించుకున్నాం అన్నారు. వినూత్నమైన, చక్కటి ప్రీస్కూల్ విద్య కోసం తల్లిదండ్రుల నుంచి పెరుగుతున్న డిమాండును చూస్తున్నందున మా అభివృఎద్ధి వ్యూహంలో హైదరాబాద్ ఒక కీలక భాగమైంది. బంజారాహిల్స్ లో కొత్త శాఖను ప్రారంభించడం ద్వారా, మేము సమాజంలో మమ్మల్ని మరింత నిమగ్నం చేసుకుంటున్నాము. జీవితకాల విజయానికి పునాది వేసే సుసంపన్నమైన, పరివర్తనాత్మక అనుభవాన్ని పిల్లలకు అందిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాతానికి



సఫారీ కిడ్ ఇస్తున్న ప్రాధాన్యాన్ని కర్సన్ మరింత వివరించారు. హైదరాబాద్ లో మా కొత్త కేంద్రం నగరంలో మా విస్తృఎత విస్తరణకు ప్రారంభం మాత్రమే. ఇక్కడ బలమైన ఉనికిని స్థాపించడానికి, ప్రాథమిక అంశాలను బోధించడమే కాకుండా సృఎజనాత్మకత, భావోద్వేగ మేధస్సు, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించే మా ప్రపంచ స్థాయి విద్య నుంచి హైదరాబాద్ పిల్లలు ప్రయోజనం పొందేలా చూడటానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోక్సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం నాకు ఎప్పుడూ ఒక ప్రధాన ప్రాధాన్యం. సఫారీ కిడ్ లాంటి అంతర్జాతీయ గౌరవం పొందిన బ్రాండ్.. తన ఎదుగుదలకు హైదరాబాద్ ను ఎంచుకోవడం చూసి నేను సంతోషిస్తున్నాను. సృఎజనాత్మక, ప్రపంచ స్థాయి ప్రారంభ విద్యను అందించడంలో వారి నిబద్ధత నగరంలో మేము పెంపొందించాల నుకుంటున్న విలువలకు అనుగుణంగా ఉంటుంది అన్నారు. అంతర్జాతీయ ప్రతిభకు, పెట్టుబడులకు హైదరాబాద్ కేంద్రంగా అభివృఎద్ధి చెందుతున్నందు న, మన ప్రాంతానికి వారి నైపుణ్యాన్ని తీసుకురావడానికి, మన పిల్లలకు అందుబాటులో ఉన్న విద్యావకాశాలను మరింత పెంచడానికి మరిన్ని గ్లోబల్ బ్రాండ్లకు మద్దతు ఇవ్వడానికి, ప్రోత్సహించడానికి నేను ఎప్పుడూ ఎదురు చూస్తున్నాను అని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆనం మీర్జా, హనా రెహ్మాన్ బేగ్, సౌషాబా ఫారూఖీ వంటి ప్రఖ్యాత ఇన్ఫ్లుయెన్సర్లు , ఇరాన్ కాన్సులేట్ జనరల్ మోసిన్ మొఘదామి, వేణు రాచకొండ (శ్రీ కృఎష్ణ సిల్కు సీఈఓ), అమీర్ జావేద్ (ఐవైసీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ చైర్మన్) వంటి ప్రముఖులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

# రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణ సంఘం నాయకులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా నూతనంగా నియమించబడ్డ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం జి గోపాల్ ని అయన నివాసం జుబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్ కాలనీలో ఆలూరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన బ్రాహ్మణ సంఘం నాయకులు ముంగపతి రావు, వక్కలంక శ్రీనివాసరావు , దడిగం సుధాకర్ శర్మా , ప్రమోద్ కొటారు , సీతారామయ్య , చిరువోలు మురళి , ధర్మ తేజ , సాయి శర్మలు. పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెక్సరోసా, సమకాలీన ట్విస్ట్‌తో ప్రామాణికమైన మెక్సికన్ రుచులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; మెక్సికన్ వంటకాల యొక్క ఆకర్షణీయమైన, ప్రామాణికమైన రుచులను సొగసైన, శక్తివంతమైన భోజన అనుభవంతో మిళితం చేసే సరికొత్త కలినరీ గమ్యస్థానం గా మెక్సరోసా శనివాతం జుబ్లీహిల్స్ లో అధికారికంగా తన తలువులు తెరిచింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ప్రారంభోత్సవ కార్యక్రమం లో, ప్రతి వంటకాన్ని సమున్నతం చేసే ఆధునిక మలుపుతో సాంప్రదాయ మెక్సికన్ ఆహారం యొక్క గొప్పతనాన్ని వేడుక జరుపుకునే ప్రత్యేకమైన గ్యాస్ట్రోనమిక్ ప్రయాణాన్ని అతిథులకు పరిచయం చేసింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక లీనమయ్యే అనుభూతిని అందించింది, శక్తివంతమైన రంగుల కలయిక, జాగ్రత్తగా ఎంపిక చేసిన సంగీతం, స్టార్ ఆఫ్ ది ఈవినింగ్ గా నిలిచిన మెక్సరోసా యొక్క వినూత్నమైన మరియు ఆహ్లాదకరమైన మెనూ ద్వారా ప్రజలను మెక్సికో తీరాలకు తీసుకువెళ్ళింది. మెక్సికన్ సంప్రదాయాల ద్వారా ప్రేరేపించబడిన ఆహ్లాదకరమైన కాక్టెయిల్ల నుండి తాజా, అధిక-నాణ్యత పదార్థాలు, సమయానుకూలమైన సాంకేతికతలతో రూపొందించిన వంటకాల వరకు, మెక్సరోసా అసమానమైన భోజన అనుభవాన్ని అందజేస్తానని హామీ ఇచ్చింది.

రెస్టారెంట్ ప్రారంభం గురించి మెక్సరోసా ప్రతినిధి టి ఆదిత్య రెడ్డి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మెక్సరోసాను హైదరాబాద్కు పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. మా లక్ష్యం కేవలం భోజనం కంటే ఎక్కువ అందించడమే-మెక్సికో యొక్క గొప్ప రుచులు, శక్తివంతమైన సంస్కృఎతి ద్వారా ప్రజలను ఒకచోట చేర్చే అనుభవాన్ని మేము సృఎష్టించాలనుకుంటున్నాము. ఆహారం నుండి ఆహార్యం వరకు సూక్ష్మ అంశాల పట్ల కూడా అధిక శ్రద్ధ వహించి , అతిథులు శాశ్వతమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోగలరని నిర్ధారిస్తూ ఆలోచనాత్మకంగా రూపొందించబడింది.. అని అన్నారు.

సృఎజనాత్మకత, ఆతిథ్యం, సమాజం, పర్యావరణ పరిరక్షణ పై మెక్సరోసా దృఎష్టి దాని విధానంలో స్పష్టంగా కనిపిస్తుంది. మెక్సికన్ వంటకాల యొక్క ప్రామాణికతకు కట్టుబడి ఉంటూనే దాని మెనూ, పర్యావరణాన్ని ఆవిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దాని సమకాలీన ప్రదర్శన, స్వాగతించే వాతావరణం, అసాధారణమైన ఆతిథ్యం పట్ల నిబద్ధతతో, మెక్సరోసా నగరంలో మరెవ్వరూ ఇవ్వలేనట్టి భోజన అనుభవాన్ని అందిస్తుంది.

# జెమినీ టీవీలో సరికొత్త ధారావాహిక నువ్వే కావాలి ఈ నెల 23 నుంచి ప్రారంభం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాజా.. ఒక ప్రభుత్వ ఉద్యోగి..! బాబాయి చేసిన మోసంతో ఆస్తి, డబ్బు, ఇల్లు పోగొట్టుకుని, దానికి కారణం అమాయకుడైన తన తండ్రి అని భావించి.. అట చిన్నానా మీద, ఇటు కన్న తండ్రి మీద ద్వేషం పెంచుకుని బ్రతుకుతుంటాడు. అక్షయ కాలేజ్ లో గోల్డ్ మెడలిస్టు..! ఏది ఆలోచించకుండా అందరికి సహాయం చేస్తుంది. ఎన్నో బాధలు ఉన్నా ఆమెకు కుటుంబం అంటే పంచప్రాణాలు. కుటుంబమే వద్దు అనుకుంటున్న అబ్బాయి, కుటుంబమే సర్వస్వం అనుకుంటున్న అమ్మాయికి దెగ్గరైతే ఏమవుతుంది? తప్పక చూడండి... మన జెమినీ టీవీ లో సరికొత్త ధారావాహిక నువ్వే కావాలి. ఈనెల 23 నుంచి ప్రారంభం.... సోమవారం నుంచి శనివారం వరకు. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు ప్రసారం చేయనున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు.

## టాస్క్‌ఫోర్స్ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో తనిఖీలు జరపాలి

### ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వం నియమించిన టాస్కోర్స్ కమిటీలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్లో నిత్యం తనిఖీలు జరపాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీల వివరాలను ప్రతి నెలా తనకు నివేదిక రూపంలో అందించాలని సూచించారు. ఫుడ్ సెక్యూరిటీ అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలోని డైట్ క్యాంటీన్లను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆరోగ్యశాఖలోని అన్ని విభాగాల హెచ్వోడీలు నెలకు కనీసం రెండుసార్లు జిల్లాల్లోని హాస్పిటల్స్ను విజిట్ చేయాలని సూచించారు. హాస్పిటల్ హెచ్ఆర్, అటెండెన్స్, ఎక్విప్మెంట్, మెడిసిన్, సానిటేషన్, డైట్ ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు .ఈ మేరకు మంత్రి శనివారం సెక్రటేరియట్లోని తన చాంబర్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వ దవాఖాన్లకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని హాస్పిటళ్లలో అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ట్రైబల్ ఏరియాల్లోని గర్భిణుల ఆరోగ్యంపై ఎక్కువగా ఫోకస్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈడీడీ (ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్) వివరాలతో ఓ క్యాలెండర్ మెయింటేయిన్ చేయాలని, ట్రైబల్ ఏరియాల్లో ఉన్న గర్భిణులను ఈడీడీ కంటే వారం రోజుల ముందే సమీపంలోని హాస్పిటల్కు తరలించి, వారికి బర్త్ వెయిటింగ్ రూమ్ను అలాట్ చేయాలని సూచించారు. ఐటీడీఏల పరిధిలో ఉన్న హాస్పిటళ్ల అభివృద్ధిపై ఎక్కువగా ఫోకస్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆయా హాస్పిటళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి తనకు ఇవ్వాలని అధికారులకు సూచించారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు, హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, టాస్కోర్స్ కమిటీలపై ప్రతి నెలా రివ్యూ చేస్తానని, అన్ని వివరాలతో రివ్యూకు అటెండ్ కావాలని అధికారులకు మంత్రి సూచించారు.

## వరద ముంపు

## పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ మచ్చబోల్లారం డివిజన్ మడి కట్ల భస్తి, శ్రీ రామ్ ఎంక్లేవ్ లో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న మురుగునీరు, వరద ముంపు సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీ వాసులు మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి కీ ఆయన క్యాంపు కార్యాలయం లో కలసి వివరించారు. స్పందించిన ఎమ్. ఎల్. ఎ., సమస్య తీవ్రతను అర్థం చేసుకున్నానని, సమస్య పరిష్కరించేందుకు ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హకిమ్ పేట్ పరిపాలన అధి కారి నరేంద్ర వర్మతో చర్చిస్తున్నా మని త్వరలో సమస్యను పరిష్కరిం చేందుకు దుకు కృషి చేస్తాని అన్నారు. ఆయన బల్దియా ఇంజనీ రింగ్ విభాగం అధికారులు స్థానిక కాలనీ వాసులతో కలసి కాలనీలలో పర్యటిస్తూ అధికారులు, కాలనీ వాసుల సమన్వయంతో, అవస రమైన చోట సూచనలు చేస్తూ పరిష్కరించేందుకు కృషి చేశారు. శనివారం ఎయిర్ ఫోర్స్ స్టేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తో మాట్లాడుతూ ఎయిర్ ఫోర్స్ కాంపౌండు లో కొన్ని ఇంకుడు గుంత లను ఏర్పాటు చేసుకోవాలని ఎయిర్ ఫోర్స్ లోపలినుండి వర్షపు నీరు పైప్ లైన్ ద్వారా నీటిని కాంపౌండ్ అవతలకి వదిలితే అక్కడనుండి 1.5 మీటర్ల వెడల్పు డ్రైన్ నిర్మించుకుంటే సమస్య పరు ష్కారం అవుతుందని సూచిం చారు. ఎ. ఎల్. ఎ. సూచన కు ఎయిర్ ఫోర్స్ వారు శానుకూలంగా స్పంది ంచారు. కార్యక్రమంలో బల్దియా ఈ. ఈ. శ్రీ కాంత్, ఎ. ఈ., రవళి, నాయకులు డోలి రమేశ్ శోభన్ బాబు, ప్రశాంత్ రెడ్డి, మహేష్, స్థానికులు కపిల్ రావు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు.. గ్యారంటీ : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ అధికార పక్షం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ప్రకటించిన సంగతి తెలిసిందేనని, 6 గ్యారంటీలు.. గ్యారంటీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారని, ప్రస్తుతం అందులో ఒకటి 500 కి ఎల్పిజి సిలిండర్ ఇవ్వనున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వ సరఫరా చౌక ధరల దుకాణములో మహాలక్ష్మి పథక లబ్ధిదారులకు 5రూ. కి ఎల్పిజి పత్రాన్ని కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పౌరసరఫరా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేసారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం మరిన్ని పథకాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శంకర్, అశోక్, యాదయ్య, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5148వ అగర్వాల్ జయంతి



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; 5148 వ అగర్వాల్ జయంతిని పురస్కరించుకొని అగ్ర భారతీయ నారీ ఉత్సవ్ ను సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా హాజరైన డాక్టర్ మంజుషా, డాక్టర్ స్వర్ణాలతలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు మనీష్ అగర్వాల్, ఉపాధ్యక్షులు పురుషోత్తమ అగర్వాల్, గౌరవ కార్యదర్శి కపూర్ చాంద్ గుప్తా, సంయుక్త కార్యదర్శి కంచన్ అగర్వాల్, కోశాధికారి నవీన్ కుమార్ అగర్వాల్, ఐపిపి అంజని కుమార్ అగర్వాల్, నిర్వాహక కమిటీ కంచన్ అగర్వాల్, పూజ గుప్తా, రీతు అగర్వాల్, శశి సింగల్, డింపుల్ అగర్వాల్, సరోజ అగర్వాల్, ఆర్తి అగర్వాల్, రింకు గార్గ్, రజనీ అగర్వాల్, సుమన్ అగర్వాల్, శీతల్ రుంగ్తాలు ఆహుతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు



# సి.ఎం. మమత బెనర్జీ పతకానికి నాందీ పలుకుతున్న అభయ అత్యా-హత్యాచార ఘటన

## • పశ్చిమ బెంగాల్‌లో మానవత్వాన్ని మంటగలిపిన సి.ఎం. మమత బెనర్జీ సర్కార్! • దేశ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటగడ్డలో మమత బెనర్జీ నియంత పాలనపై తిరుగుబాటు చేస్తున్న బెంగాలీలు • మాకొద్దు మమత బెనర్జీ పాలన.... సి.ఎం.పదవికి రాజీనామా చేయాలంటూ బెంగాల్ అంతటా నిరసన సెగలు • నాడు మమత బెనర్జీ అంటే బెంగాల్‌లో హడల్.... నేడు ధీనవస్థకు దిగజారుడు • పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన రాబోతుందా?







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కత్తా మహానగరం.... కోల్‌కత్తా అంటే.... "కాళీ మాతా".... "కాళీ మాతా" అంటే కోల్‌కత్తా నగరంగా అనాదిగా భాసిల్లుతుంది. అంతేగాక దేశ స్వాతంత్ర్య ఉధ్యమంలో ఆనాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రజలు ఎంతో కీలక పాత్రను పోషించారు. బ్రిటీష్ వారి నియంత,క్రూర,బానిస,రాక్షస పాలనకు వ్యతిరేకంగా గుండె ధైర్యంతో బ్రిటీష్‌వారిని ఏదిరించిన పుణ్యభూమి,కర్మ భూమి,జన్మభూమి అది. సాక్షాత్తూ రామకృష్ణ పరమహంస,అరవింద్ ఘోష్,స్వామి వివేకానందుడు,రవీంద్రనాథ్ ఠాగూర్,సుభాష్ చంద్రబోస్‌వంటి మహాత్ములు,విప్లవకారులు,దేశ భక్తులు జన్మించిన భరత భూమి అది. ఆ భూమిలోనే ఎందరెందరో స్వాతంత్ర్య సమరయోధులు,కవులు,దేశ భక్తులు,కళాకారులు,ధైర్యశాలులు,ఆనాడు బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా పోరాటంచేసి,తమ ప్రాణాలనుసైతం త్యాగంచేసిన వీరుల,ధైర్యశాలుల అడ్డ పశ్చిమ బెంగాల్ గడ్డ. ధైర్య సాహసాలకు,పోరాటాలకు నిలయంగా పేరుగాంచడమేగాక, బ్రిటీష్‌వారి గుండెల్లో రైళ్లు పరుగులు తీయించిన గడ్డ ఇది. స్వాతంత్యం రాకముందు సుభాష్‌చంద్రబోస్ ఏకంగా ఆజాద్ హింద్ ఫౌంజ్‌ను స్ధాపించి, బ్రిటీష్ సైన్యంతోనే ఢీకొట్టిన గడ్డ ఇది. అదేవిధంగా ఈ గడ్డమీద జన్మించిన ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన "జాతీయ గేయాన్ని "స్వాతంత్ర్య ఉద్యమ సమయంనుంచి నేటివరకుకూడ కుల,మతాలకు అతీతంగా ప్రతి రోజు "జనగణమన అధినాయక జయహే -భారత భాగ్య విధాత"అనే జాతీయ గీతాన్ని రచించిన గొప్ప కవి జన్మించిన నేల అది. ఆలాంటి నేలమీద "అభయ" అనే మహిళా ట్రైనీ జూనియర్ డాక్టర్ అత్యా,హత్యాచార ఘటన చోటుచేసుకోవడం ఎంతో సిగ్గుచేటు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలోనున్న సమయంలోనే, సి.ఎం. మమత బెనర్జీ కాంగ్రెస్ పార్టీలో చేరడం,ఆకస్మాత్తుగా బెంగాల్ ప్రజలు కమ్యూనిస్టు పాలనపట్ల విరక్తి చెందారు. ఇంకేముంది,రాష్ట్ర ప్రజల బలహీనతలను పసిగట్టడంలో,ప్రజలను తనవైపు ఆకర్షించుకోవడంలో,గుండె ధైర్యంగా ప్రత్యర్థులమీద ఏదురు దాడికి దిగడంలో, ఏంతటి సవాళ్ళనైనా ఏదుర్కొవడంలో, ఏదుటివారిని తిమ్మిని బొమ్మిని చేయడంలో సి.ఎం. మమత బెనర్జీ ఎంతో సిద్ధహస్తురాలు. మొదట ఆమె కాంగ్రెస్ పార్టీనుంచి లోక్‌సభ సభ్యురాలిగా పోటీచేసి, సి.పి.ఎం.పార్టీకి చెందిన ప్రముఖ నేత సోమ్‌నాథ్ ఛటర్జీని ఓడించి,ఘన విజయం సాధించడంతో,ఒక్కసారిగా బెంగాల్ రాష్ట్రంలో ఆమె పేరు తీవ్ర సంచలనం సృష్టించి రాష్ట్ర ఫైర్ బ్రాండ్‌గా పేరును సంపాదించుకుంది. ఆ తర్వాత ఆమె ఇద్దరు భారత ప్రధాన మంత్రుల చేతిలో రైల్వే శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి బెంగాల్‌లో తనకంటూ ప్రత్యేక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని,రాష్ట్ర ప్రజల్లో గౌరవప్రదంగా"దీదీ" పేరును సంపాదించుకుంది. క్రమంగా మమత బెనర్జీ పేరుకు బదులుగా రాష్ట్ర ప్రజలు ఆమెను ముద్దుగా "దీదీ" పేరుతో పిలవడం ప్రారంభం అయింది. ఇదిలా ఉండగా మమత బెనర్జీకి,కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలమధ్య సంబంధాలు బెడిసికొట్టడంతో, మమత బెనర్జీ ఏకంగా కాంగ్రెస్ పార్టీకే గుడ్‌బై చెప్పి,సొంతంగా "తృణాముల్ కాంగ్రెస్" పార్టీని స్థాపించి, తన సొంత పార్టీ పేరుతోనే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అంతటా పర్యటించి, బెంగాలీ ప్రజలను ఆకట్టుకునేవిధంగా ఎంతో ఆవేశకరమైన ప్రసంగాలు చేసి,అన్ని వర్గాల బెంగాలీలను తనవైపును తిప్పుకుంది. 2011వ సంవత్సరంలో రాష్ట్రంలో జరిగిన సాధారణ ఏన్నికల్లో ఆమె ఒంటరిగా తృణాముల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల బరిలో దిగి, సి.పి.ఎం. పార్టీని ఘోరంగా ఓడించి, మమత బెనర్జీ అధికార పగ్గాలు చేపట్టింది. ప్రారంభంలో సి.ఎం.గా మమత బెనర్జీ,బెంగాలి ప్రజలను మరింత ఆకట్టుకోడానికి కొన్ని జన రంజకమైన,జనాకర్షణమైన పథకాలు ప్రవేశపెట్టి,ప్రజలచేత శభాష్ అనిపించుకున్నారు. మొదటి ఐదేళ్ళ పాలనఅంతా మమత బెనర్జీ ప్రజలను ఏవిధంగా తమవైపు మళ్ళించుకోవాలి...ప్రజలను ఏవిధంగా మభ్యపెట్టాలి....ప్రజలు దేనికి బానిసలుగా మారుతారు....ఓటు బ్యాంకును ఏవిధంగా కాపాడుకోవాలి .... ముస్లీం మైనార్టీల ఓట్లను ఏవిధంగా గంప గుత్తగా టి.ఎం.సి. పార్టీకే పడాలంటే ఏవిధంగా వ్యవహారించాలనే గొప్ప ప్రణాళికను రచించింది. 2016లో జరిగిన సాధారణ ఏన్నికల్లో ఈ పథకాన్ని ప్రయోగించడంతో,రెండోసారి జరిగిన ఏన్నికల్లోకూడ మమత బెనర్జీని బెంగాలీలు అఖండ మెజారిటీని కట్టబెట్టడంతో మమతా బెనర్జీ రెండోసారికూడ సి.ఎం.గా. అధికార పగ్గాలను చేపట్టారు. రెండోసారి జరిగిన ఏన్నికల్లో రాష్ట్ర ప్రజల్లో చాలా మేరకు తనవైపే ఉండడంతో, ఇక రాష్ట్రంలో నియంత పాలన,మాఫియా,గూండాయిజంవైపు దిశగా ఆమె తన పాలనను కొనసాగించింది. అందుకుగాను ఒక్కో ప్రాంతానికి బలవంతులైన నేతలను,కరుడుగట్టిన వారిని నియమించి,అక్కడ వారు చెప్పిందే వేదంగా,వారు ఏలాంటి దౌర్జన్యాలకు పాల్పడ్డ,వారిని అడ్డుకునేవారు ఉండరు. అంతేగాక, ఇక్కడి ఓటర్లుసైతం వారు ఏవరికి ఓటు వేయమంటే,వారికే ఓటు వేయాలి,వారిని కాదని ఇతర పార్టీలకు ఓటువేస్తే,వారి భరతం పడతారు. ప్రధానంగా బెంగాల్ రాష్ట్రంలో అంతర్జాతీయ వ్యాపార కేంద్రాలుగానున్న ప్రాంతాల్లో మాఫీయా డాన్లను ఏర్పాటు చేసుకుని,సి.ఎం. మమత బెనర్జీ చీకటి వ్యాపారాలకు తెరలేపినట్లు అక్కడి ప్రతిపక్ష పార్టీలు పలుమార్లు బహిరంగంగా విమర్శించినప్పటికి,మమత బెనర్జీమాత్రం ప్రతిపక్ష పార్టీ నేతల భరతంపట్టేది. అంతేందుకు గత పార్లమెంట్,ఇటీవల జరిగిన పార్లమెంట్ ఏన్నికల్లో కేంద్ర మంత్రులను,బెంగాల్ రాష్ట్రంనుంచి ఏన్నికైన పార్లమెంట్ సభ్యులనుసైతం ఉతికిఆరేసింది. వారికి కనీసం గౌరవ మర్యాదలుకూడ ఇవ్వకుండా చేసిన ఘనతకూడ మమత బెనర్జీకే దక్కింది. 2021లో జరిగిన మూడోసారి సాధారణ ఏన్నికల్లోసైతం మమత బెనర్జీ హ్యాట్రిక్ సి.ఎం.గా రికార్డును సృష్టించి,ముచ్చటగా మూడోసారికూడ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గత మూడేళ్ళుగా అటు బి.జె.పి. పార్టీ నేతలకు,ఇటు సి.ఎం. మమత బెనర్జీ,టి.ఎం.సి.నేతలమధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకోవడమేగాక,పచ్చగడ్డివేస్తే భగ్గుమనేవిధంగా మారింది. బెంగాల్ రాష్ట్రంలో పాగా వేసేందుకు స్వయంగా భారత ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు ఏన్ని ప్రణాళికలు రచించిన,వారి ప్లాన్‌ను మమతా బెనర్జీ తిప్పికొట్టింది. అనుకోకుండా బి.జె.పి.పార్టీకి ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీలో ఓ మహిళా ట్రైనీ జూనియర్ డాక్టర్ రేప్ అండ్ మర్డర్ కేసు ఘటనను తమకు అనుకూలంగా మార్చుకుని మమత బెనర్జీ ప్రభుత్వాన్ని కూల్చివేద్దామని అనుకున్నప్పటికి, అదికూడ సాధ్యం కాలేదు

**భారత ప్రధాని నరేంద్ర మోదీకే అల్టిమేటం ఇచ్చిన సి.ఎం. మమత బెనర్జీ.....** ఓ బహిరంగ సభలో "ఓ మోదీ బాబు....నువ్వు .... నీ పార్టీ నేతలతోకల్సి బెంగాల్‌లో నిప్పు పెట్టిస్తున్నావు....ఒకవేళ నువ్వు బెంగాల్‌లో నిప్పు పెట్టిస్తే, తానుమాత్రం అస్సాం,నార్త్ ఈస్ట్, ఉత్తర్‌ప్రదేశ్,బీహార్,జార్ఖండ్,ఒడిశా,అస్సాం,ఢిల్లీ రాష్ట్రాల్లో నిప్పు పెట్టించి,నీ కుర్చీ దింపేస్తానంటూ .... తీవ్ర ఆవేశంతో నరేంద్ర మోదీ మీద విరుచుకుపడిన వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. అంతేగాక, తాను బెంగాల్ రాష్ట్రంలో యాంటీ రేప్ బిల్లును తీసుకువస్తున్నా, ఈ బిల్లును దేశ మంతటా అమలు చేయాలి.... భారత ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేయాలంటూ మమత బెనర్జీ భారత ప్రధాని నరేంద్ర మోదికే సవాల్ విసిరిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంను సృష్టించిన విషయం దేశ ప్రజలందరికి తెలిసిందే.

**తన అహంకారమే మమత బెనర్జీ నియంత పాలన పతనానికి నాందీ....**

నాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కమ్యూనిస్టు పాలనకు కంచుకోటగా నిలిచేది. ఆలాంటి రాష్ట్రంలో కమ్యూనిస్టు పాలనకు అంతం పలకడంలో అప్పట్లో ఎంతో కీలక పాత్రను పోషించించిన మమత బెనర్జీ, ప్రస్తుతం రాష్ట్ర ప్రజలనుంచి గడ్డు పరిస్థితులను ఏదుర్కొంటుంది. అయితే మమత బెనర్జీకి ముస్లీం మైనార్టీలనుంచి,బంగ్లాదేశ్‌నుంచి అక్రమంగా చొరబడిన వారినుంచి పుష్కలంగా మద్ధతు ఉండడంవల్లనే,మమత బెనర్జీ,ట్రైనీ జూనియర్ డాక్టర్ ఘటనను ప్రారంభంలో ఏమాత్రం పెద్దగా పట్టించుకోలేదు. అంతేగాక, ఈ ఘటనపై నిరసన తెలుపుతున్న వారిమీద, తమ పార్టీకి చెందిన గూండాలతో, పోలీసులతో నిరసనకారులను బెదిరింపులకు గురిచేసింది. అయినప్పటికి టి.ఎం.సి. ప్రభుత్వం బెదిరింపులకు నిరసనకారులు ఏమాత్రం బెదరకుండా గుండె ధైర్యంతో నడు ంబిగించి, రోడ్డుమీద ధర్నాలకు శంఖారావం పూరిం చారు. అభయ ఘటనకు బాధ్యులైన సి.ఎం. మమత బెనర్జీ తక్షణమే సి.ఎం. పదవికి రాజీనామాచేసి తప్పుకోవాలని, అభయపై అత్యా,హత్యాచారంకు పాల్పడిన నిందితులకు ఉరి శిక్ష విధించాలంటూ నిరసనకారులు డిమాండ్ చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఏది ఏమైనా తనను ఏదిరించిన వారిని అంతం చేసేందుకే,నాటకీయ ఫక్కీలో కోల్‌కత్తా నగర పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న వినీత్ గోయల్‌ను నిరసనకారుల ఒత్తిడికి తలొగ్గి,జూనియర్ డాక్టర్ల నిరసన దీక్షను విరమింపజేసేందుకే నగర నూతన పోలీస్ కమీషనర్‌గా మనోజ్‌కుమార్ శర్మను నియమించడంతో , ఒక్కసారిగా జూనియర్ డాక్టర్లలో,వైద్య విద్యార్థుల్లో



భయాందోళనలు నెలకున్నాయి. తన ప్రతిష్టను కాపాడుకునేందుకు సి.ఎం. మమత బెనర్జీ,కరుడుగట్టిన ఐ.పి.ఎస్. అధికారిని కోల్‌కత్తా నగర పోలీస్ కమీషనర్‌గా నియమించి,నిరసనకారులు చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు సరికొత్త పన్నాగంను పన్నిందంటూ అటు జూనియర్ డాక్టర్లు,వైద్య విద్యార్థులు,వివిధ పార్టీల నేతలు,ఛాత్ర సమాజ్,నిరసనకారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అయినప్పటికి,మమతా బెనర్జీమాత్రం తనకేమి పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారనే విమర్శలు రాష్ట్రంలో నెలకొన్నాయి. అభయ ఘటన కేసులో ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్ల,వైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పూర్తి స్థాయిలో తీర్చడంలో సి.ఎం. మమత బెనర్జీ దాగుడు మూతల రాజకీయాలు ఆడుతుండడంతో,మమత బెనర్జీ మాటలను నిరసనకారులు ఏమాత్రం నమ్మడంలేదు. దీన్ని బట్టిచూస్తే, మమత బెనర్జీమీద రాష్ట్ర ప్రజల్లో ఏంతమేరకు వ్యతిరేకత నెలకుందో అర్థం చేసుకోవచ్చు. అభయ రేప్ అండ్ మర్డర్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో ట్రయల్ నడుస్తున్నందున,ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రత్యేకంగా సి.బి.ఐ.ని లోతుగా ధర్యాప్తు చేసి,అసలైన దోషుల వివరాలను నిగ్గు తేల్చాలని సి.బి.ఐ.ని ఆదేశించిన విషయం ప్రజలందరికి తెలిసిందే. భారత రాష్ట్రపతి,సుప్రీంకోర్టు,భారత ప్రధాని, రాష్ట్ర గవర్నర్,సి.బి.ఐ.,ఈ.డి.లే అభయ కేసును ఛేధించి,బాధిత కుటుంబానికి,జూనియర్ డాక్టర్లకు,వైద్య విద్యార్థులకు తగిన న్యాయం, రక్షణ కల్పించవల్సిన అవసరం ఎంతో ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం గాజులరామరం 125 డివిజన్ లోని ఉషోదయ కాలనీలో వాటర్ వర్క్స్ సిబ్బంది అండర్ డ్రైనేజి లైన్ వేయడంతో, అక్కడి మెయిన్ రోడ్ ను తవ్వి వదిలేశారు. దీనితో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో ఈ విషయాన్ని ఉషోదయ కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ఇంచార్జ్, మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరవున సిసి రోడ్ నిర్మాణానికి 64 లక్షలు మంజూరు చేసింది. ప్రస్తుత కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకోకుండా, పాలనను గాలికి వదిలేశారని కాలనీ వాసులు మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చూస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 64 లక్షలు మంజూరు కావడం పట్ల కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ ప్రధాన కార్యదర్శి సతీష్ బాబు, కాలనీ ప్రజలు వెంకటరెడ్డి, టీవీ శ్రీను, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, గురుప్రసాద్, రషీద్ బేగ్, లాల్ మాము, కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, విజయ్ కుమార్ , ఎల్లా గౌడ్, రవీందర్ రెడ్డి పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు..

# ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ దేశవ్యాప్తంగా 18 కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లతో 15వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా మరో 18 నూతన ఔట్ లేట్ లను ఏర్పాటు చేయడం ద్వారా, భారతదేశం అంతటా 966 మొత్తం బ్యాంకింగ్ అవుట్ లెట్ లను చేరుకోవడం ద్వారా 15 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బ్యాంక్ చైర్మన్ పర్విన్ కుమార్ గుప్తా తెలిపారు. కొత్త బ్యాంకింగ్ అవుట్లెట్లు వివిధ రాష్ట్రాల లో తమ సేవల విస్తరణ ను పెంచుకున్నట్లు అయన తెలిపారు.విస్తరణ గురించి వ్యాఖ్యానిస్తూ, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ పర్విన్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, మా వ్యవస్థాపక దినోత్సవం రోజున ఈ కొత్త బ్యాంకింగ్ అవుట్లెట్ల ప్రారంభోత్సవం మా ఆర్థిక చేరికల దృష్టికి ఒక ముఖ్యమైన ముందడుగు. మా విస్తరణకు మేము కట్టుబడి ఉన్నాము. పాదముద్ర మరియు వినూత్నమైన మరియు కస్టమర్-సెంట్రిక్ బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా మేము సేవ చేసే ప్రతి వ్యక్తి మరియు సమాజాన్ని శక్తివంతం చేస్తుందన్నారు. బ్యాంక్ ప్రయాణం గురించి , ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఎం.డి మరియు. సీ. ఈ.వో గోవింద్ సింగ్ మాట్లాడుతూ తమ ఉత్కర్ష్ కోర్ ఇన్వెస్ట్ లిమిటెడ్ ప్రారంభం నుండి ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్గా మారడం వరకు, గత సంవత్సరాలుగా వృద్ధిలో గొప్ప ప్రయాణం, మాతృ సంస్థతో మా కాలం నుండి ఈ రోజు వరకు మా పరిణామం తమ కస్టమర్లకు విలువను అందించడం మరియు మా 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకునే తమ మిషన్ను నెరవేర్చడం ద్వారా గుర్తించబడిందన్నారు. 18 కొత్త బ్యాంకింగ్ అవుట్లెట్లు భారతదేశంలోని ప్రతి మూలకు ప్రాప్యత చేయగల మరియు కలుపుకొని ఉన్న బ్యాంకింగ్ సేవలను తీసుకురావడానికి మా నిరంతర నిబద్ధతను ప్రదర్శిస్తాయి.పొదుపులు మరియు కరెంట్ ఖాతాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు మరియు రికరింగ్ డిపాజిట్లను కలిగి ఉండే ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవల శ్రేణిని తన కస్టమర్లకు అందించే స్థితిలో బ్యాంక్ ఉంది. తన కస్టమర్ల ఆకాంక్షలను తీర్చడానికి, బ్యాంక్ గృహ రుణాలు, వ్యాపార రుణాలు మరియు ఆస్తిపై రుణం వంటి వివిధ రుణ ఉత్పత్తులను అందిస్తుందన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై స్పందించిన ఆర్యవైశ్య మహాసభ

● తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడం సరికాదన్న ఆర్యవైశ్య మహాసభ ● సురవరంను గౌరవించే క్రమంలో శ్రీరాములు పేరును తొలగించడం సరికాదని వెల్లడి ● ఏదైనా కొత్త ప్రాజెక్టుకు సురవరం పేరును పెట్టాలని విజ్ఞప్తి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపై తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అసంతృప్తి వ్యక్తం చేసింది.శనివారం మహాసభ రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు . విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా మారుస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుందనీ, విశ్వ విద్యాలయం కు పొట్టి శ్రీరాములు పేరును మార్చడం సమంజసం కాదని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో... రాష్ట్రానికో చెందినవారు కాదని గుర్తించాలన్నారు. ఆయన దేశం గర్వించదగ్గ నాయకుడు అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీజీ ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. అలాంటి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరు పెట్టారని, కానీ ఇప్పుడు మార్చడం సరికాదన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టి



గౌరవించుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే ఆయనను గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సరికాదన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని విజ్ఞప్తి చేశారు.సమావేశం లో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అఖిల భారత మహిళా అధ్యాపకుల సదస్సు - నూతన భారత దర్శనం విజయవంతం

## జ్యోతి వెలిగిస్తున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సుధామూర్తి, గుంతా లక్ష్మణ్ జీ తదితరులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని టాగోర్ ఆడిటోరియంలో జరిగిన అఖిల భారత మహిళా అధ్యాపకుల సదస్సు - నూతనభారతదర్శనంఅనే సమావేశం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈసదస్సును అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్, భారతీయ సామాజిక శాస్త్రపరిశోధనా మండలి సహకారంతో నిర్వహించారు. ఈసదస్సుకు దేశం నలుమూలల నుండి వచ్చిన సుమారు1500 ప్రముఖ మహిళా అధ్యాపకులు, నిపుణుల విజయాలను ప్రదర్శించింది.ఈ సదస్సును తెలంగాణగవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఆయన విద్యారంగాలలో మహిళలకు అధికారం, నాయకత్వ అవకాశాలు పెంచడం అవసరమని, భారత దేశం సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో మహిళలు కీలకమైన పాత్ర పోషించాలని కోరారు.ప్రధాన వక్త సుధామూర్తి, మహిళలబలం, సహనం, విద్య, సమాజంలో మహిళల అవసరంపై ప్రేరణాత్మక ప్రసంగంచేశారు. యువ మహిళలకు విద్యారంగంలో, నాయకత్వంలో అవకాశాలు కల్పించాలన్న అంశంపై అందరూ దృష్టి సారించారు. సుధామూర్తి ప్రసంగిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షురాలు స్మృతి విజయ భారతి సాయని, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ పండిట్ వంటి ప్రముఖులు సమాజ పరిణామంలో విద్యపాత్రను, మహిళలకు ముఖ్యంగా ఉన్నత విద్యలో ఎత్తుగడలను పెంచాలని చర్చించారు. గుంతా లక్ష్మణ్‌జీ ప్రసంగిస్తూ అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ అఖిల భారత ఆయోజక సంచాలకులు వికసిత భారత్ అనే భావనపై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. అధికారం ద్వారా అభివృద్ధి చెందిన దేశాన్ని సాధించడంలో విద్య ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్య అతిథులు జిష్ణు దేవ్ వర్మ, సుధామూర్తిగార్ల విలువైన సమయానికి కృతజ్ఞతలు తెలిపుతూ, వారి ప్రసంగాలు సజీవమైన, సమగ్రమైన భారత్ నిర్మాణంలో ఆచార్యుల పాత్రకు ఎంతో ప్రేరణ కలుగుతుందన్నారు. కాన్ఫరెన్స్‌లో జననం నీవే, జననివి నీవే అనే మహిళా గీతం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈగీతాన్ని డాక్టర్ వంగిపురం శ్రీనాథాచారి రచించగా, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి ప్రారంభించారు. ప్రముఖ సినీగాయకులు రవివర్మ పోతేదార్, బల్లేపల్లి మోహన్‌ల అద్భుతమైన సంగీత దృశ్య సంకలనంతో ఈ గీతాన్ని ప్రదర్శించారు.

# జూబ్లీహిల్స్ శ్రీచైతన్య స్కూల్‌లో అంబరాన్నంటిన క్రీడా దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీచైతన్య స్కూల్ జూబ్లీహిల్స్ శాఖలో ఉత్సాహమే ఊపి రిగా, గెలుపే ధ్యేయంగా విద్యా ర్థుల కేరింతలతో క్రీడా దినోత్సవ సంబ రాలు అంబ రాన్నం టా యి. ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్ ముఖ్య అతిథిగా విచ్చేసి గౌరవ వందనాన్ని స్వీక రించారు. అనం తరం క్రీడా జ్యోతిని వెలి గించి క్రీడలను ప్రారం భిం చారు. ఈసం దర్భంగా ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, అందుకోసం ప్రతిరోజు క్రీడలను ఆడాలని తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరోషా మాట్లాడుతూ శ్రీచైతన్య సంస్థలు విద్యార్థులను అకడమిక్స్‌లోనే కాకుండా అన్ని రంగాలలో తీర్చిదిద్దుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్ విజేతలైన కొందరు విద్యార్థులకు పతకాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐపిఎల్ ఇంచార్జ్ శరణ్, డీన్ రాజేశ్, సి అండ్ ఎం ఇంచార్జ్ రియాజ్, ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ ప్రణీత్, పిఇటిలు రజనీకాంత్, సునీతలు పాల్గొన్నారు.

# సినీనటుడు 'జెన్నీ'కి రాగరాగిణి సత్కారం 25న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో డా.అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి కార్యక్రమాన్ని త్యాగరాయగానసభలో ఈనెల 25న సా.4గం.లకు నిర్వహిస్తున్నారు. సినీనటుడు జెన్నీకు ఆత్మీయ సత్కారం చేయనున్నారు. మా హృదయపు కోవెలలో ఏఎనార్‌సినీగీత విభావరి నిర్వహించనున్నారు. ఎంవీ సుబ్బలక్ష్మి,ఎంవీ రమణకుమారి సంస్థ అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఓ ప్రకటనలో తెలిపారు. పి.విజయ బాబు,సి. రామకృష్ణ, శైలజ,కళాజనార్ధనమూర్తి అతిథులుగా హాజరవుతున్నారు.



మౌలాలి, మేజర్ న్యూస్: ఆరో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని శుక్రవారం రాత్ర తెలంగాణా రాష్ట్ర ఎంబీసీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికంటి శ్రీధర్ దర్శించుకు న్నారు. ప్రత్యేక పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నాయకులు కేశెట్టి రాములు , వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు

# కోకాపేట్‌లో కోట్లరూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన రెవెన్యూ అధికారులు

### – సామాన్యులపై ప్రతాపం.. బడాబాబులపై సానుకూలం.. ఇది రెవెన్యూ అధికారుల పని తీరు – ప్రభుత్వ స్తలంలో నిర్మించిన నిర్మాణాలకు ఇంటి నెంబర్లు ఎలా ఇచ్చారని స్థానికుల ప్రశ్న



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో చేపట్టిన కూల్చివేతలు సరైనవి కావని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ సర్వే నెంబర్ 147 లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు వచ్చింది. ఆ నిర్మాణాలపై గండిపేట్ మండల రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విక్రమ్‌రెడ్డి, సురేష్‌ల ఆధ్వర్యంలో జేసీబీలతో సుమారు 10 నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గండిపేట్ మండలంలోని చాలా ప్రాంతాల్లోప్రభుత్వ స్థలాల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్ర మించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కూల్చివేతలపై స్థానికుల ఆవేదన...

తమకు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇళ్ల స్థలాలను కేటాయించిందని, మళ్లీ ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారే కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది స్థానిక ప్రజా ప్రతినిధుల కారణంగా తమ నివాసాలను కూల్చివేస్తారని వారు చేసిన అక్రమాల కారణంగా తాము రోడ్డున పడ్డామని తెలిపారు. కొందరు స్థానిక నాయకులు అండదండలతో ఫేక్‌పట్టాలను సృష్టించి వాటిని విక్రయించడం ద్వారా ఏమి తెలియని తమలాంటి వారు నష్టపోతున్నామని అన్నారు. తాము నిర్మాణాలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖ నుంచి మీటర్లను మున్సిపల్ నుంచి ఇంటి నెంబర్లను సైతం తీసుకున్నామని వెల్లడించారు. తమ నిర్మాణాలు అక్రమం అయితే మున్సిపల్ అధికారులు ఎలా తమకు ఇంటి నెంబర్లను కేటాయిస్తారని ప్రశ్నించారు. దీంతో పాటు ఇదే ప్రాంతంలో పెద్ద పెద్ద భవనాలను నిర్మించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేవలం చిన్న నిర్మాణాలు చేపట్టిన తమలాంటి పేదల నివాసాలను కూల్చివేస్తారని తెలిపారు. సర్వే నెంబర్ 147 లో సీపీ ప్లాట్లతో మరిన్ని అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటన్నింటిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. వీటితో పాటు కోకాపేట్‌లో చెరువులో కోట్ల రూపాయల విలువ చేసే విల్లాలను నిర్మించి సంపాదించుకుంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను నిలదీశారు. కేవలం పేదలపైనే ప్రతాపం చూపిస్తున్నారని బడాబాబుల దగ్గరికి వెళ్లడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల కారణంగానే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు ప్రత్యామ్నాయం చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ 2024 ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేతితో తయారు చేసిన రగ్గుల తయారీలో జైపూర్ రగ్స్ ప్రపంచంలోనే అతిపెద్దదని, రగ్ ఉత్సవ్ 2024 తో మళ్లీ మీ ముందుకు వస్తున్నామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఇది గ్రామీణ భారతీయ హస్తకళాకారుల కళాత్మకతకు ఒక వేదిక అన్నారు. చేతితో తయారు చేసిన తివాచీలు, రగ్గులు ఈ ఉత్సవంలో ఉంటా యన్నారు. ఢిల్లీ, ముంబై, పూణే, జైపూర్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, సూరత్ తో పాటు ఆన్లైన్లో కూడా అందుబాటులో కలవన్నారు. గత ఏడాది ఉత్సవం అత్యుత్తమ విజయాన్ని సాధించింద న్నారు. ఆన్లైన్తో సహా భారతదేశంలోని అన్ని జైపూర్ రగ్స్ స్టోర్లలో పదిహేను కోట్ల విక్రయాలు చేశామన్నారు. ఈ ఏడాది యాబై కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. జైపూర్ రగ్స్ రూ. 975 కోట్ల టర్నోవర్తో ఉందన్నారు. పూణె, లండన్లలో కొత్త స్టోర్లను విజయవం తంగా ప్రారంభించిన అద్భుతమైన ఆర్థిక సంవత్సరం నుంచి తాజాగా జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ స్ఫూర్తితో మరోసారి హృాఎదయాలను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నామ న్నారు. భారతదేశం, మిలన్, దుబా య్, రష్యా, చైనా తదితర ప్రదేశాలలో 17 స్టోర్లతో.. ఇప్పుడు భారతదేశంలో ప్రత్యేకంగా నెల రోజుల పండుగ నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామ న్నారు. రగ్ ఉత్సవ్లో ఐదు వేలకు పైగా రగ్గులలో ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కటి సంప్రదాయం, సంస్కృాఎతి, హస్తకళ ప్రత్యేక కథను తెలియజేస్తుందని పేర్కొన్నారు. మొట్టమొదటిసారి జైపూర్ రగ్స్ కళాత్మకతకు ప్రసిద్ధి చెందిన 'మంచహా' సేకరణపై ప్రత్యేకమైన డీల్ను అందిస్తున్నాని పేర్కొన్నారు. ఈ రగ్ ఉత్సవంలో పాల్గొనే వారు జైపూర్ రగ్స్ గూడీస్ను గెలుచుకునే అవకాశం కలదన్నారు. గేమ్లలో పాల్గొనవచ్చున్నారు. జైపూర్ రగ్స్ ప్రసిద్ధ సేకరణలు బోల్డ్, కాంటెంపరరీ 'కాంటౌర్', 'జెనెసిస్' నుంచి 'హసీండా', 'ఇమారా', 'జైపూర్ వుందర్కమ్మర్' తదితర విభిన్న శ్రేణి డిజైన్లను ప్రదర్శిస్తుందని తెలిపారు. 'కస్బా', 'మిథోస్' పౌరాణిక ఆకర్షణతో సహ ప్రతి సేకరణ ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆఫర్లతో అందుబాటులో ఉంటాయన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం

### మహాలక్ష్మీ పథకం పేదలకు ఎంతో మేలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ సర్పంచ్ పురుషోత్తమ్‌రెడ్డి అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామంలో మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ బాండ్ పంపణి చేశారు . ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వివరించారు. ఆరు గ్యారంటీ పథకాలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకుడు, రవి, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గణేశ అవార్డును అందుకున్న లక్ష్మీ నర్సింహ్మా స్వామినగర్ గణేష్ ఉత్సవ కమిటీ



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : గణేష్ ఉత్సవాలను పుప్పాలగూడ లక్ష్మి నర్సింహ్మా స్వామినగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు వెల్లడించారు. హైదరాబాద్ రెడ్ హిల్స్ ఎఫ్‌టీసీసీఐలో జరిగిన గ్రాండ్ గణేశ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ అవార్డును లక్ష్మి నర్సింహ్మా స్వామినగర్ గణేష్ ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రులలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ అవార్డు తమ కమిటీకి రావడం సంతోషంగా ఉందని వివరించారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని త్రిశూల్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డును రూ.6.70 లక్షలకు దక్కించుకున్న పి.వెంకట్‌రెడ్డి గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) :

# బడంగ్పేట్ లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

### ★బట్టేల్ గుట్ట పార్కు వద్ద చెత్తను శుభ్రం చేయడం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 21): బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో స్వచ్ఛత హీ సేవ భాగంగా బట్టేల్ గుట్ట పార్క్ వద్ద పరి సరాలను పరి శు భ్రంగా ఉంచు కోవా లని కార్పొరేషన్ మేయర్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ 2024 లో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించే కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రఘు తోపాటు ప్రజాప్రతినిధులు లతో కలిసి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం గురించి ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. సదురు బడంగ్పేట్ లోని బట్టేలు గుట్ట పార్కు వద్ద చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి. రఘు ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్ద భావి సుదర్శన్ రెడ్డి, భీమిడి స్వప్న గంగారెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నాయకులు గట్టు బాలకృష్ణ, పెద్దబావి బాబు, సిబ్బంది ఉపాధ్యాయులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

### దాత శేఖర్‌ను అభినందించిన గ్రామస్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 21) ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్‌గుప్తా అన్నారు. శనివారం చేవెళ్ల మండలం దామరిగిద్దలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి కోసం కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ మండల ఉపాధ్యక్షులు ఘనాపురం శేఖర్ వాటర్ ఫిల్టర్‌ను తండ్రి బాలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.... విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి చేయూతానిచ్చేందుకు ముందుకు వస్తున్న దాత ఘూనాపురం శేఖర్‌ను అభినందించారు. గతంలో కూడా వాల్ బోర్డులను, వాటర్ డబ్బాలను అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పాఠశాలకు చేయూతానిచ్చేందుకు ముందకు రావాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎప్పుడు ముందుంటానని దాత శేఖర్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ఎర్రవల్లి మల్లేష్, తెలుగు అంజయ్య, దర్శన్, రాములు, యాదయ్య, రామస్వామి తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన దుడ్డు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంఛన లేకుండా పని చేస్తామని నియోజకవర్గం ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్ అన్నారు. శనివారం ఢిల్లీలో యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్‌ను దుడ్డు ప్రణయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు చేరువ చేయడంతో పాటు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ మేరకు పార్టీ యువ నాయకులను అందరినీ కలుపుకొని పోతూ పని చేస్తామని వివరించారు.